THE ANDHRA PATRIKA MADRAS.



ఆరవ ముద్రణము
వెల రు 400
పోస్టేజి రు 0-9-0
ఆంధ్ర గ్రంథమాల,
మద్రాసు 1

# ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO

ఆంధ్రపత్రిక
శ్రీ ఖరనామ సంవత్సర
పంచాంగం
శ్రీ పిడపర్తి కృష్ణమూర్తిశాస్త్రి సిద్ధాంతిగారిచేగణింపబడినది
ఈ సంవత్సర పంచాంగములో ఆంధ్రదేశ దృక్సిద్ధ కాలప్రకారం గుణింపబడిన రెండుపదతులతిథి నక్షత్రాదులు పేర్కొనుగానూపబడినవి.
* కొత్త పంచాంగాలు సిద్ధముగానున్నవి *
100 పుటల ప్రతి 1 కి 0 4 0 100 కి 16 0 0 1000 కి 150 0 0
రైలుబండ్లలో ప్రత్యేక 1000 కాపీలు ఒకేదపా కొనువారికి దిగువనామ ముంద్రమున ముద్రి పబడును వివరములకు వ్రాయండి.
మేనేజరు - ఆంధ్రపత్రిక మద్రాసు 1

Regd. No M 1118 | సంపుటం 37 | సంచిక నెం 321 | వికృతి సం॥ మాఘ బ॥ అష్టమి గురువారం 1—3—1951 | విడిపత్రిక వెల 1 అణా

# భారతప్రభుత్వపు 1951-52 బడ్జెట్‌లో ఐదున్నర కోట్లు లోటు

## ఐక్యప్రపంచ నిర్మాణం అసాధ్యం కాదు

### లండన్‌సభలో డా॥రాధాకృష్ణ ఉద్బోధ

లండన్, ఫిబ్రవరి 28 ఐక్యప్రపంచ నిర్మాణం అన్నది అసాధ్యమైన ఆశయం గాని పగటి కలగానికాదు సుసాధ్యమైన లక్ష్యం. అని మాస్కోలో భారత రాయబారిగా పనిచేస్తున్న డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ లండన్ మతపీఠాన్ని ప్రారంభిస్తూ వున్న సందర్భంలో కొందరు వేసిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఉద్ఘాటించారు

ఒక ఏడాది సంవత్సరాలతర్వాత ఇప్పటి మనం రచించబూనుకొన్న చరిత్రకారులు మరుగూడా పత్రికలలో ఇప్పుడు రోజూ వస్తున్న యుద్ధాలనుగూర్చి, ఉపప్లవాలను గూర్చి కాక, మానవజాతిలో దిన దిన ప్రవర్ధమానంగా ఉద్భవితమౌతున్న ఐక్యభావనా పురోగతినుగూర్చి వివరించగలడని ఆయన ధైర్యంచేసారు మనం కలిసి పనిచేయడ మన్న నేర్చుకోవాలి లేదా దారుణమైన నష్టాన్నన్నా ఎదుర్కోవాలి అనునట్టి పరిస్థితులు తామీ జాతివారమని తామీ దేశం వారమని, మా ఆశయాలు వేరని మా సిద్ధాంతాలు వేరని ఒకరికొకరు భావిస్తూ వున్నంతవరకే ఇప్పుడు సంఘర్షణలు అంటూ తలెత్తడం జరుగుతున్నది ఐక్యరాజ్యసమితి డా మనమంతా ఒకే మానవులం కాకుండివున్నామన్న సమ్మకాన్ని కల్గి చలేక పోతున్నదంటే అందుకుగూడా ఇదే కారణం మహాత్మాగాంధీ ప్రపంచ ఐక్యత ఏట్లా సాధ్యమౌతుందో స్పష్టంగా వివరించినారు వాస్తవానికి ప్రపంచం అంతా ఒకటే అయితే ఈయథార్థానికి మనోవాక్కాయకర్మలతోలగింపు కుదిరినప్పుడే ఆ ఏకత్వం సుస్థింపబడుతుంది

ప్రస్తుతం ప్రపంచం భౌతికంగానూ యాంత్రికంగానూ ఒకటిగా వున్నట్లు కన్పిస్తుంది కాని ఆధ్యాత్మికంగాను, సాంస్కృతికంగానూ దూరదూరంగా నేవుంది ఇప్పుడు సమగ్రమైన ఐక్యత అవసరమనుపించే, ఈ అన్ని దగ్గరకురావాలి ఇక్కడే మతం ప్రసక్తివుంది ఇందులోను ఆధ్యాత్మభావానికి ఇచ్చినంత ప్రాముఖ్యం దాని అభ్యుక్త బాహిరస్వరూపానికి ఇవ్వకూడదు అన్యాత్మ ఆధ్యాత్మికభావాన్ని, వేదాంతాన్ని తీసుకుంటే దాన్ని గ్రీకులు, రోమనులు యూదులు పెంచుకుంటూ వచ్చారు అతరువాత ఇండియా, చైనా, మొదలైన దేశాల తత్వాలు పాశ్చాత్య దేశాల్లోగూడా వ్యాప్తిలోకి వచ్చాయి యీ వచ్చినవాటిని కోదవడం అభివృద్ధికి చిహ్నాంకాదు వాటిల్లోవున్న మంచిని గ్రహించి మహీయమైన ఒక ఆధ్యాత్మ తత్వాన్ని రూపొందించడం అవసరం ఇప్పుడు ప్రపంచానికి కావలసింది అది అట్లా అని వాటిని వీటిని కలగాపులగం చేయవలసిందని నా అభిప్రాయంకాదు భావసంబంధమైన విజ్ఞాన సర్వస్వాన్ని గ్రహించి, పిండీకృతమైన భావప్రపంచాన్ని సృష్టించి మత అసందానిని విశ్వజనీనమయ్యేటట్లుగా చేయగలి

కమ్యూనిజాన్ని గూర్చిన ప్రశ్నలు వున్నాయి ఆ కమ్యూనిజం ఒక అరిక సిద్ధాంతం అది ఒకసాధనం అంతకన్నా మరేమీకాదు మనుష్యవ్యక్తికి జీవితక్రమగ్రస్వరూపదర్శనం ఈ కమ్యూనిజంవల్ల పాధి పబడేపనికాదు అది భౌతికమైన జీవనా పరిపూర్తికి దారి చూపి కావచ్చును ఆత్మసంబంధమైన ఆనందానుభూతికియన్నదూ అదిమార్గ కాజాలదు

## జపాన్‌తో సత్వర శాంతి సంధి

### ట్రూమన్ ఆదేశాలు

వాషింగ్టన్, ఫిబ్రవరి 27: జపానుతో సత్వరమే శాంతి సంధి జరుపు కొనడానికి కృషి చేయవలసినదని అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ ఈ రోజున తన ప్రత్యేక ప్రతినిధి జాన్ ఫాస్టర్ డల్సును ఆదేశించారు సత్వరమే శాంతి సంధి జరుపు కొనడంవల్ల పసిఫిక్ ప్రాంతంలో మరొక యుద్ధం సంభవించకుండా నిరోధించవచ్చునని డల్సు ఆయన కు నివేదించారు

జపాన్ శాంతిసంధి, పసిఫిక్ సమస్యలపై జపాన్, ఫిలిప్పీన్సు ఆస్ట్రేలియా, న్యూజీలాండులలోని సాయుధులతో డల్సు అయిదు వారాలపాటు సంభాషణలు జరిపారు అయన తన సంభాషణలపై అధ్యక్షునికి నివేదించారు

ఈ సందర్భంలో వైట్‌హౌస్ నుండి వెలువడిన ప్రకటనలో ఇలా ఉన్నది - "జపానుతో ఒడంబడిక చేసుకునే విషయంలో ఆయా రాజ్యాలతో జరిపిన సంభాషణల ఫలితంగా వాటి వైఖరిని అరం చేసుకొనడానికి సామరస్యం పెంపొందించుకొనడానికి అవకాశం లభించింది. జపాన్‌తో శాంతి సంధి జరుపు కొనడంవల్ల ఏనుకటి యుద్ధం అంతం చేయడము, మరొక యుద్ధం రాకుండా చేయడము సంభవమని కూడా డల్సు అధ్యక్షునికి తెలియ పరిచారు"

## తరుగు పూడ్చడానికి విపరీతంగా పన్నులహెచ్చింపు: సర్‌ఛార్జీలవిధింపు

## దేశముఖ్ ప్రతిపాదన

### రక్షణ కార్యక్రమాలకు 180 కోట్లు

### రాష్ట్రాలకు దాదాపు 63 కోట్ల అప్పు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28 ఆర్థికమంత్రి శ్రీ సి డి దేశముఖ్ నేడు సాయంత్రం 5 గంటలకు 1951 52 బడ్జెట్‌ను ప్రతిపాదిస్తూ ఇప్పటి పన్నుల ప్రమాణం ప్రకారం 5 54 కోట్ల రూపాయిల లోటు ఉ టుందని చెల్లిస్తారు

1950 51 కి తయారుచేసిన రివైజ్డ్ అంచనాల్లో 7 93 కోట్ల రూపాయిలు మిగులు కన్పిస్తు దనికూడా చెల్లడించారు

జరగుతున్న సంవత్సరంలో ఆదాయం 387 21 కోట్ల రూపాయలనీ, ఖర్చు 379 28 కోట్ల రూపాయిలే అయిందనీ అందువల్ల మొదట అనుకున్న 71 లక్షల రూపాయిలు గాక ఇప్పుడు 7 93 కోట్ల రూపాయిలు మిగులు అవుతున్నదని చెప్పారు

1951 52 లో ఆదాయం 369 89 కోట్ల రూపాయలనీ ఖర్చు 375 43 ఉండగలదనీ అన్నారు

1951 52 లో పెట్టుబడి ఖాతాన 78కోట్ల రూపాయిల తరుగు రాగలదని అరిక మంత్రి అంచనావేశారు క్రిందటి సంవత్సరం ఈ ఖాతాన 67 కోట్ల రూపాయిల తరుగు వచ్చిందన్నారు

ఇప్పటి పన్ను సుంకముల రేట్ల ప్రకారం కస్టమ్సువల్ల 141 29 కోట్లు, ఎక్సయిజు వల్ల 71 68 కోట్లు ఆదాయం పన్నువల్ల 157 05 కోట్ల వస్తుందనీ రైల్వేలనుండి 7 26 కోట్లు తంతి తపాల శాఖను డి రెండు కోట్ల వస్తుందని దేశముఖ్ చెప్పారు

"రక్షణక్రింద 180 02 కోట్ల రూపాయిలు (కాపిటల్ ఖర్చు 15 కోట్లు గాక) ఇతర సివిల్ పనులకు 195 41 కోట్లు ఖర్చు కాగలదు రక్షణవ్యయంలో వైమానికశాఖకు 24 కోట్లు, సైన్యానికి 180 69 కోట్లు కేటాయించబడ్డ సైనికవ్యయం 1950 51కి కేటాదాపు 13 కోట్ల రూపాయిలు (12 88) తక్కువ అయితే నౌకాశాఖకు ఖర్చు పెరగడ వల్ల ఇదుమూలాన రాగల ప్రయోజనం లేదు" అని ఆర్థికమంత్రి తెలిపారు

కాపిటల్ బడ్జెట్‌లో 77 కోట్ల రూపాయల ఖర్చు సూచింపబడింది ఇందులో రైల్వేలకు 19 62 కోట్లు తపాలాశాఖకు 5 45 కోట్లు ప్రభుత్వ వ్యాపార సంస్థల క్రింద 18 68 కోట్లు ఖర్చుచేయ బడుతుంది రాష్ట్రాలకు ఇచ్చే 62 62 కోట్ల అప్పుల్లోనూ నదీలోయ ప్రాజెక్టులకు 27 కోట్లు పునరావాసానికి 16 కోట్లు సస్యాభివృద్ధికార్యక్రమాలకు 8 కోట్ల రూపాయలు ఖర్చుచేయబడుతుందన్నారు

1951 52 లో ప్రభుత్వం తీసుకోగల ఋణాలు రు 100 కోట్లు అనీ, స్మాల్ సేవింగ్స్ స్కీములో రు 48కోట్లుఅంచనా వేశారు

### కొత్త పన్నులు

ఈ లోటును భర్తీచేయడానికి పన్నుల హెచ్చింపు ఈక్రిందివిధంగా జరిగిది వీటి వల్ల 31 15 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుంది

కార్పొరేషన్ లపై ప్రస్తుతము ఉన్న 0 2 6 పన్ను 0 2 9 కు పెంచబడును దీని వల్ల 2 25 కోట్ల రూపాయలు ఆదాయము రాగలదని అంచనా

అన్నిరకాల ఆదాయం పన్నుపైనా, కార్పొరేషన్ పన్నుమినహా సూపర్‌టాక్స్ లపై 5% సర్‌చార్జి విధించబడును

వ్యాపారం, సరుకురవాణాషెడ్యూల్ లో చేర్చబడినవాన్నిపై మినహా దిగుమతి లైసెన్సు షెడ్యూలులోకల అన్నిపదులపైనా నూటికి 5 చొ చొలు సర్‌చార్జి విధించబడును

పేటుసెనగ ఎగుమతులపైన టన్నుకి రు 80 పన్ను విధించబడును

పంచెములపై పన్ను నూరింట నూరు వంతు పెంచబడినది

మోటారునూనెపై ఎక్సైజ్ పన్ను 5% పెంచబడును

బీర్ స్పిరిట్ పులియబెట్టిన సారాపై రెట్టింపు సర్‌చార్జీ దీనివల్ల 40 లక్షల రుపాయల ఆదాయం రాగలదని అంచనా

మిరియాలు, పత్తి పేట్టు ఎగుమతులపై పన్నులుకూడా హెచ్చించబడును వీనిపై రాబడి కోటిరూపాయలు అంచనా

వస్త్రంఎగుమతిపైన పన్ను (1949 లో రద్దు పరిచబడినది) తిరిగివిధించబడును ముతక గుడ్డ మధ్యరకం గుడ్డలపైన మాత్రమే విధించబడును పన్ను విలువనుబట్టి నూటికి 10 వంతులు

కిరసనాయిలుపైన ఎక్సైజు పన్ను 5% హెచ్చించబడును

పొగాకు ఎక్సయిజుపన్నువల్ల 18 కోట్ల రూపాయలు రాగలదని అంచనా వేశారు

2 అణాలనుండి రెండు అణాలవరకూ ఖరీదు గల సిగరెట్టు పెట్టె 1 కి 0 0-6 చొ॥న పన్ను విధింపబడును

## కొత్త గ్రహం

వాషింగ్టన్ ఫిబ్రవరి 27: బాల త్వరగా ప్రయాణంచేసే చిన్నగ్రహం ఒకటి ఆకాశంలో కనిపి చినదని అమెరికన్ నౌకాశాఖ ఖగోళ పరిశీలకుడు డా॥ మార్కోలిట్స్ నేడు ప్రకటి చారు.

మళ్లీ నేటిరాత్రి దానిని పరిశీలించబోతున్నానని ఆయన చెల్లడించారు

ఈ కొత్తగోళం ఆస్టరాయిడ్ (ఒక గ్రహం పగిలిపోగా మిగిలిన ముక్కల్లో ఒకటి) కావచ్చునని భావించబడుతున్నది దీని అడ్డుకొలత 50 మైదలు 100 మైళ్ల వరకూ ఉండేట్లు కనిపిస్తున్నది

## తుదివరకూ సెవూల్ రక్షణకై కమ్యూనిస్టు సేనలకు ఆదేశం

### కొరియామధ్యరంగంలో సమితిసేనల వందగమనం

టోకియో, ఫిబ్రవరి 28 38 వ అక్షాంశం దిగువగా కొరియా యుద్ధరంగంపొడుగునా కమ్యూనిస్టులు రక్షణసన్నాహాలు చేసుకుంటున్నారు

సేవూల్‌ను రక్షించడానికి 20 వేల కమ్యూనిస్టుసైన్యం సిద్ధంగా వుంది ఈ నగరాన్ని బొందిలో ప్రాణం వున్నంతవరకు, రక్షిస్తూ వుండవలసిందేనని వీరికి ఉత్తర్వులు వచ్చినట్లు తెలుస్తున్నది

బురదమూలంగా కరుగుతూ వున్న మంచుగడల మూలంగా మధ్యరంగంలో సమితి సేనల పురోగమనం కొంత మందగించింది అయినా నిన్న ఇవి కొంచెం ముందుకు నడిచాయి ఆస్ట్రేలియా సైన్యాలు ఒక కీలకమైన కొండను పట్టుకున్నాయి ఇది ఛిప్యాంగ్‌కు ఈశాన్యంగా వుంది

### హాంకాంగ్ సమీప తీరంలో కమ్యూనిస్టు సేన

హాంకాంగ్, ఫిబ్రవరి 27: హాంకాంగ్ సమీపంలో ఉన్న తీరప్రాంతంలో చైనా అదనంగా మరి 80 వేల సేనలకు నిలిపివేసినదని విశ్వసనీయ బ్రిటిషు వరాలు నేడిక్కడ పేర్కొన్నారు. కాంటన్, హాంకాంగ్, స్వాటేలమధ్య ఉన్న ప్రాంతంలో లక్షమంది కమ్యూనిస్టు సైనికులున్నారనీ, వీరంతా సుప్రసిద్ధ సేనాని జనరల్ సెనయీ కిడ పోరాడిన యోధులనీ వారు పేర్కొన్నారు

ఈ సేనలు పాంఘేనుంచి రప్పించబడినవనీ, ఇకా రాత్రిపు ప్రయాణంచేస్తూ క్వాంటంగ్ రాష్ట్రంలోకి అదనంగా సేనలు వస్తున్నవనీ కొమింటాంగ్ సైనికులు చైనా భూభాగంపై దండయాత్ర జరపకుండా రక్షించటానికి ఈ సేనలు చేర్చబడుతున్నవనీ తెలుస్తున్నది.

### ఫార్మోజా సమీపంలో విమానవాహక నౌక

టైపే, ఫిబ్రవరి 28 ఫార్మోజా పశ్చిమ తీరానికి 20 మైళ్ల దూరంలో ఎవరికి కెండుదీ తెలియని విమాన వాహకనౌక ఒకటి ఈరోజే కనిపించినది అవసరమయితే తక్షణం ఎదుర్కొనటానికి కొమింటాంగ్ విమానాలు సిద్ధమైనవి

### బ్రిటిష్ రక్షణమంత్రి అభిప్రాయం

లండన్, ఫిబ్రవరి 27 "విధిలేక సంప్రదింపులకు దిగేట్లుగా చైనాను దెబ్బకొట్టగల శక్తి కొరియాలో సమితిసేనలు సాధించటానికి అవకాశం కనిపించదు అయితే యుద్ధంలో ఒక ప్రతిష్టంభన ఏర్పడితే అప్పుడు సంప్రదింపులు జరపటమే మంచిదని చైనా భావించవచ్చును మా ఉద్దేశంకూడా అదే" అని బ్రిటిష్ రక్షణ మంత్రి ఎమాన్యుల్ షిన్వెల్ నేడిక్కడ విదేశ విలేఖరులతో గోష్ జరుపుతూ అన్నారు

"తన యుద్ధాలను మరొకరిచేత జరిపించే విధానాన్ని రష్యా ఇంకా అనుసరిస్తునే ఉంటుంది యుగోస్లావియామీద దండయాత్ర జరగటానికి, అక్కడ అంతః కలహాలు బయలుదేర దీయటానికి అవకాశం ఉన్నది తూర్పు జర్మనీలో సాయుధ పోలీసు శక్తులకు ఎక్కువ పాత్రశాలలు ఏర్పాటు అవుతున్నవి" అని ఆయన ఆరోపించారు

పశ్చిమ జర్మనీ ఆర్థిక పరిస్థితులనుపట్టి, యూరపు రక్షణలో జర్మనీ పాల్గొనాలనే సమయం ప్రస్తుతానికి వాయిదా పడినదని ఆయన చెల్లడించారు

## రైలు ఇంజన్లు ఉత్పత్తి

### పార్లమెంటులో స్టేట్ మంత్రి వివరణ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 28 "1954 లో చిత్తరంజన్ రైల్వేకర్మాగారం పనిచేయటం మొదలుపెట్టినప్పుడు, మన దేశానికి కావలసిన రైలుఇంజన్లకోసం ఇతరులను ఆశ్రయించవలసిన అవసరం ఉండదు" అని రైల్వేశాఖ స్టేట్ మంత్రి సంతానంగారు డా॥ కాముభాగ్ కర్మగారికి జవాబిస్తూ చెల్లడించారు

దేశంలో క్వార్టర్ హౌస్‌లను అభివృద్ధి చేయటానికి కోటిన్నర రూపాయలు కావలసి ఉంటుందని ఆయన తెలియ జేశారు.

దేశంలో ఉన్న అన్ని రైల్వేలలోనూ కలిపి 6845 రైలింజన్లు పనిచేస్తున్నవనీ 1490 మరమ్మతులలో ఉన్నవనీ సంతానం గారు చెల్లడించారు

దేశంలోఉన్న 11 పోర్టర్ వర్క్‌షాప్‌ల లోనూ కలిపి మొత్తం 5 44 250 రేడియో లైసెన్సులు తీసుకోబడ్డవని తంతి తపాలా మంత్రి, కిదాయ్ గారు తెలియజేశారు

"ఆహారసేకరణ పంటీ, తక్కిన కంట్రోళ్ళ నిర్వహణలకింద భారతప్రభుత్వం 1950 51 లో 34 18,000 ఖర్చుపెట్టింది దీనికి ద 1949 50 లో 36 11 000 1948 49 లో 40 66 000 ఖర్చయిందనీ" అని ఆహారశాఖ డిప్యూటీమంత్రి తిరుమలరావుగారు ఎం బి భార్గవాచారిగారికి జవాబిస్తూ చెల్లడించారు.

న్యూఢిల్లీ ఫిబ్రవరి 28 పార్లమెంటు సభ్యులు భారతదేశమంతటా ప్రయాణము చేయుటకు మొదటి తరగతి రైల్వేపాసులిచ్చు మూడవ ప్రభుత్వమువారి విచారణలో లేదని రైల్వేల స్టేట్ మంత్రి శ్రీ కే సంతానం గారు శ్రీ శివప్రకాశంగారి ప్రశ్నకు సమాధాన మొసంగుచు చెప్పారి

## దేశంలో చక్కెర పరిశ్రమ అభివృద్ధికిపంచవర్షప్రణాళిక

### పారిశ్రామిక ప్రతినిధులతో ప్లానింగ్ కమిషన్ చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27: చక్కెరపారిశ్రామికుల ప్రతినిధులతోను, ప్రభుత్వప్రతినిధులతోను కూడిన ఒక సభను ప్లానింగుకమిషను వారు సమావేశపరచిరి ఈ సభవారు చక్కెర పరిశ్రమాభివృద్ధికి 5 సం॥ముల పథకము కొనదానిని చర్చించిరి 5 సం॥ ములు గడచినతరువాత అనగా 1955-56 సం॥ములో దేశమునకు కావలసిన చక్కెర 3 లక్షల టన్నుల ఎగుమతితో సహా 17 లక్షలటన్నులు గా నుండునని, దేశమునందలి 158 ఫ్యాక్టరీలు 14 లక్షలటన్నులు ఉత్పత్తిచేయగలుగునని 2 లక్షలటన్నులు కొరతయేర్పడునని సభవారు భావించిరి ఎందువల్ల ఉత్పత్తికిఆటంకము కలుగుచున్నదీ? గత కొలదిసం॥ ములలో ఉత్పత్తిమానివేసిన చక్కెరఫ్యాక్టరీలు ఎందుకు మానివేసినవి? అనువిషయమును భారత చక్కెరమిల్లుల సంఘమువారు కనుగొని ప్లానింగుకమిషనువారికి తెలుపవలెనని సూచింపబడెను

రోజుకు 800 టన్నులు చెరుకుగడను చితక గొట్టగల ఫ్యాక్టరీలే లాభపాటివని ఎంచవలెనని 1946 సం ములో ఏర్పడినఉపసంఘము వెలిబుచ్చిన అభిప్రాయమును సభవారుస్థూలముగా అంగీకరించిరి ఐనప్పటికి యీ ప్రమాణమును బట్టిచూచినయెడల యిప్పుడున్న 165 ఫ్యాక్టరీలలో 80 లాభపాటివి కాకుండుటచేత ప్రస్తుత ఫ్యాక్టరీలచేత యెంత పని చేయించుటకు కృషి జరుగవలెనని సభవారు తెలిపిరి

చక్కెరధర తగించువిషయమునుగూడ సభవారు చర్చించిరి ఉత్పత్తి ఖర్చులను తగ్గించుటకు యెక్కువ అవకాశము లేదని ఉత్పత్తిదార్ల ప్రతినిధులు తెలిపిరి ఫ్యాక్టరీలకు సబ్సిడీ చేయు చెరుకుగడ ధర తగ్గించవలెనని వారు సూచించిరి పారిశ్రామిక పద్ధతి వదలంబించియు, చెరుకుగడ పెన్సును రద్దుచేసియు, ఫ్యాక్టరీలకు సబ్సిడీ చేయు చెరుకుగడ ధర తగ్గించవలెనని వారు కోరిరి

మోటారు సారాయి పరిశ్రమను వృద్ధిచేయుటవసరమను విషయమై సభవారు ఏకాభిప్రాయులైయుండిరి పరిశ్రమను తగించుటకు గాను ఈపరిశ్రమను వృద్ధిచేయవలెనని తలచిరి

## 'విదేశ ధాన్యాలదిగుమతిని 'ప్రభుత్వేతరులు నిర్వహించరాదు'

### రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రఆదేశం

చెన్నపట్నం, ఫిబ్రవరి 26 విదేశీ ధాన్యాల దిగుమతిని నిర్వహిస్తామని ప్రభుత్వేతరులు చేసే ప్రయత్నాలను ప్రోత్సహించ వదని భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించినట్లు తెలుస్తున్నది వరయినా అటువంటి ప్రతిపాదనలు చేస్తే సరాసరి కేంద్ర ఆహార శాఖతోనే సంప్రదించవలసినవని వారితో రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పాలని కూడా కేంద్రం అభిప్రాయ పడుతున్నట్లు తెలుస్తున్నది

విదేశీ ధాన్యాలను సప్లయి చేస్తామని అనేక మంది వ్యాపారస్తులు కేంద్ర ఆహార శాఖకు చెప్పటం జరుగుతున్నది అప్పుడు కేంద్ర కార్యాలయం వారిని రాష్ట్ర ప్రభుత్వాలకు ఉదహరించగా, ఆ ప్రభుత్వాలు సర్దు చేసికానీ చేయకుండానే కానీ తిరిగి కేంద్రానికి ప్రతిపాదించటం జరుగుతున్నది కొన్ని సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వాలు పైపైగా ప్రతిపాదించిన వ్యాపారులను విదేశ వ్యాపారస్తులతో సంప్రదింపులు జరుపవలసినదని ప్రోత్సహించటం జరుగుతున్నది.

ఆహార దిగుమతులు కేంద్ర ప్రభుత్వపు ఖాతామీదనే జరుగుతున్నదనే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయరాదని కేంద్ర ప్రభుత్వం కోరుతున్నది దీర్ఘ కాలంలో నిర్వర్తించవలసిన భారీ కొనుగోలు కంట్రాక్టులను పనుసరించి ఈ కొనుగోలు జరుగుతున్నదిధరలను ఎగుమతిచేసేదేశాల ప్రభుత్వ వాణిజ్య సంస్థలు నిర్ణయిస్తున్నవి అందువల్ల ఆహార దిగుమతి వ్యాపారాన్ని పోటీపద్ధతిలో నిర్వహించటానికి ఆటే అవకాశంలేదు

వ్యాపారస్తులు తాము సప్లయి లను సాధించగలమని అనుకొనటం మంచిది కాదు పైపెచ్చు వారి ప్రయత్నాలు కేంద్ర ప్రభుత్వం వీలైనంత ఎక్కువ మొత్తాన్ని విలయిత తక్కువ ధరలకు సంపాదించటానికి చేస్తున్న ప్రయత్నాలకు ఆటంకం కలిగించగలవు ఇప్పుడు ప్రపంచ లో ఆహార ధాన్యాల మార్కెట్ లో అమ్మకం జరుగుచున్నది రాజ్యగా ఉన్నది కొరియా యుద్ధంతో రవాణాసమస్య క్లిష్టమయిపోయినది

ఈ పరిస్థితుల్లో ధరలు పెరిగినకొద్దీ పరతులు బిగిసిపోయి ధాన్యాలధరలు, రవాణా రేట్లు పెరిగినవి ఇరాక్‌లో రేట్లు ఈ విధంగానే పెరిగినవి అందువల్ల రాష్ట్ర ప్రభుత్వాలు అవాంఛిత ప్రతిపాదనలను ప్రోత్సహించవద్దని కేంద్ర ప్రభుత్వం కోరుతున్నది

## ఇండియాకు ఆహారధాన్యాలు ఋణంగా ఇవ్వాలనే ప్రతిపాదన ఓటమి

వాషింగ్టన్, ఫిబ్రవరి 27 ఇండియాకు ఉచితంగా కాక ఋణంగా ఆహార ధాన్యాలు సరఫరా చేయాలనే ప్రతిపాదనను అమెరికా ప్రతినిధులసభ బిదేశాంగ వ్యవహారాల సంఘం నిరాకరించింది

ఇండియా కోరిన 20 లక్షల టన్నుల ఆహార ధాన్యాల కొనుబడికి 19 కోట్ల డాలర్లు ఖర్చు చేయవలసి ఉంటుందని అందినా చేయడమైనది ఈ మొత్తాన్ని ఇండియాకు ఋణంగా ఈయాలని రిపబ్లికన్ సెనేటరు జాన్ వెరీస్ ప్రతిపాదించారు

విదేశాంగ వ్యవహారాల సంఘం రహస్యంగా సమావేశం జరిపి ఆయన ప్రతిపాదనను నిరాకరించింది ఎంతమంది ఎన్నుకలు ఆ ప్రతిపాదనకు అనుకూలంగా ఓటుచేసినది, ఎంతమంది ప్రతికూలంగా ఓటుచేసినది వెల్లడి చేయలేదు

స్పెయిన్ విషయంలో వలెనే ఇండియాకు ఋణం ఈయాలనీ, ఇండియా ఋణంగానే ఆహార ధాన్యాలు కోరినదనీ సెనేటర్ వరీస్ ఆతరువాత ప్రకటించారు

ఆహార ధాన్యాల సరఫరా బిల్లుపై ప్రతినిగుల సభలో మరి కొలది రోజుల వరకు ఓటింగు జరుగదని తెలుస్తున్నది ఆ బిల్లు ముసాయిదాను అంతిమంగా పరిశీలన చేయడంలో విదేశాంగ వ్యవహారాల సంఘం ప్రస్తుతం నిమగ్నమై ఉన్నది.

ప్రకటన

కాంటినెంటల్ ఆయిల్ కంపెనీ లిమిటెడ్
మదరాసు

(1913 ఇండియన్ కంపెనీస్ ఆక్ట్ VII క్రింద భారత రిపబ్లిక్‌లో నమోదు పబడినది)

అన్నిరకముల పెట్రోలియం ప్రొడక్టుల దిగుమతిదారులు డిస్ట్రిబ్యూటర్లు

పొందిన మూలధనము రు 50 00 000 (రు యాభైలక్షలు)

కంపెనీ రిజిస్టరు కాబడి, 10 2 51 నుండి వ్యాపార ప్రారంభమునకు సర్టిఫికేటు పొందబడినది

భారతీయులచే ఏర్పడియున్న ఏకైక భారతీయ సంస్థ

వివరములకు కంపెనీకి నేరుగా వ్రాయండి

ROLLUM ఫోన్ 86156

దొరైస్వామి
మేనేజింగ్ డైరెక్టరు

కొజ్జికోడి ఆరోగ్య, విద్యా, పారిశ్రామిక ప్రదర్శనము

(మునిసిపల్ కౌన్సిల్‌వారి ఆదరణక్రింద)

1951 ఏప్రిల్ 1-వ తేదినుండి 16 వ తేదివరకు

గణపత్ హైస్కూల్ ఆవరణలో

దీనిమీద వచ్చు రాబడి తుయరోగ నిర్మూలన కార్యములకు వినియోగింపబడును

మీ స్టాల్సు వెంటనే బుక్ చేసుకొనండి

కొజ్జికోడి, 22-2 1951

(సం) ఎం. గోవింద మీనన్,
కార్యదర్శి & మునిసిపల్ కమిషనరు

## గంటల పంచాంగం

విళంబి సం॥ మాఘ బ॥ అష్టమి
1951 సం॥ మార్చి 1 గురువారం
సూ॥ అష్టమి వ 3-27 జ్యే వా 3-30 వర్జ్యం
వ 10-15 ల 11-45 వ
బ॥ నవమి మార్చి 2 శుక్రవారం
సూ॥ నవమి వ 1 13 మూ వా 1 58 వర్జ్యం
వ 10 59 ల 12 29 వ వ వా 2 54 ల 4 25 వ

# ఆంధ్రపత్రిక

ఒకటియై యుండి ఎన్న కలమున
యత్రియమై తక మన బుద్ధి కగు దా
కారులకు కవియనువికి పరాయణము
పరమకర్మవదకులు కె సీ. (మహాకవిపరిచయము)

విళంబి సం॥ మాఘ బ॥ అష్టమి
గురువారం

## కేంద్రప్రభుత్వ ఆదేశము

అడుగనిదే తమకుతామై విదేశములనుండి, ఆహారధాన్యములను సరఫరా చేయగలమని, వ్యక్తులు గాని, వర్తకులుగాని రాష్ట్రప్రభుత్వములకు తెలియబరచిన వారిని ప్రోత్సహించవలదని కేంద్ర ప్రభుత్వము రాష్ట్రప్రభుత్వము లందరికీ తెలియబరచినదట అంతే కాదు. ఎవరినీ అడుగవలదనికూడ ఆదేశించినది

ఈ విధముగ ఆదేశించుటవల్ల ఆశ్చర్యపడ నవసరములేదు కేంద్ర ప్రభుత్వము అలా ఆదేశించుటకు తగిన కారణమున్నది కొందరుప్రముఖులు దానిని విమర్శింపవచ్చును కాని వారిని లెక్కచేయ నవసరము లేదు

విదేశములనుండి దిగుమతి అవు ఆహార ధాన్యములన్నియు, కేంద్ర ప్రభుత్వ లెక్కమీదనే దిగుమతి అవుచున్నవి కేంద్రప్రభుత్వమే రాష్ట్రములకు పంపకము చేయుచున్నది ధరలు తక్కువగా యుండుటకు రొక్కరూపమున సబ్సిడీల నిచ్చుచున్నది అంతేకాక ఏ దేశములనుండి దిగుమతిచేయదలచినదో, ఆ దేశముల ప్రభుత్వములు ఏర్పరచిన వర్తకసంస్థలతోనే రాయబారములు నడుపుచున్నది. ఇతర వర్తకులతోగాని, వ్యక్తులతోగాని రాయబారములు నడుపుటలేదు ప్రభుత్వములతోమనప్రభుత్వము దీర్ఘకాలకంట్రాక్టులను చేసికొనుటవల్ల కలుగు పదుపాయములకు, ప్రభుత్వ ప్రమేయము బాధ్యత లేనివర్తకులతోను, వ్యక్తులతో చేసికొనిన ఒప్పందమువల్ల కలుగు నదుపాయములకు ఎంతో తారతమ్యమున్నది ప్రభుత్వ ప్రమేయమున్న ధర, సరఫరా రెండు విషయములందు, ఒక నిలుకడయుండగలదు ప్రభుత్వ ప్రమేయము లేని ఒప్పందములకు ఈ రెండు అక్షణములు శూన్యము అందువల్ల విదేశములనుండి ఆహారధాన్యములను దిగుమతిచేయు బాధ్యతను పూర్తిగ కేంద్రప్రభుత్వమునకే వదిలివేయవలెను.

అంతర్జాతీయ పరిస్థితివల్ల ముడిపదార్థములను కూడ పెట్టుచుండుట మూలమున వాటిధరలు విపరీతముగ పెరిగిపోవుచున్నవి ముఖ్యముగ ఆహారధాన్యముల మార్కెటు అమ్మదలచినవారికే అనుకూలముగ నున్నది గాని, కొనవలసినవారికి, సర్వవిధముల అననుకూలముగనే యున్నది ఈ పరిస్థితిలో వర్తకులు ప్రభుత్వ ప్రమేయములేకుండగ రాయబారములు చేసికొనిన భారతప్రభుత్వ ప్రయత్నములకు నిరోధమే కల్గడగలదు వర్తకులకు స్వేచ్ఛావ్యాపారనడుపాయ మిచ్చిన వారి దిగుమతులకు ధరకు స్థిరత్వముండదు తీరా దిగుమతి చేసినమ్మట తాము నష్టపోతామనియు, ధరను పెంచవలసినదనియు, లేక ప్రభుత్వము తమకు సబ్సిడీల నివ్వవలెననియు గోలచేయగలరు భారత పాకిస్తానులు చేసికొనిన ఒప్పందములో ఆహారధాన్యములకు సంబంధించిన ధరలను తత్ఛయప్రభుత్వములు చర్చించి నిర్ణయించినవి

కొంతమంది వర్తకప్రముఖులు, తాము బహుదేశములనుండి ధాన్యములను సరఫరా చేయగలమని, ఏ దేశము ఎంత సరఫరా చేయగలిగినది ప్రభుత్వమునకున్న తమకు ఎక్కువ తెలియునని ప్రగల్భములు కొట్టవచ్చును. కాని వీరిమీద ఆధారపడుట ఎంతమాత్రము క్షేమము కాదు దేశ ఆహారస్థితి బహుక్లిష్టముగ నున్నదని సర్వత్ర గుర్తింపడినది కేంద్రప్రభుత్వము, ఆహారధాన్యమును దిగుమతిచేయుటకు తన శాయశక్తుల ప్రయత్నించుచున్నది ఈ సం॥ము 10 దేశములనుండి దిగుమతి కానున్నవి అమెరికాప్రభుత్వము ఇవ్వదలచినదికూడ వారి శాసనసభాంగీకారమును పొంది కొద్దిమాసములలో రావచ్చును తూర్పు పాకిస్తాను తక్షణము 50 వేల టన్నులు పంపగలననినది పాకిస్తాను నుండి ఈ సం॥ము రెండున్నరలక్షల టన్నులు కాగలవు వచ్చే సం॥ము 4 లక్షలపైగా కాగలవు కాబట్టి ఈపరిస్థితిలో అస్థిరమైనధరతో అస్థిరమైన సరఫరాను మాత్రము చేయగల వర్తకులమీద ఆధారపడుట శ్రేయస్కరము కాదు

## చెన్నరాష్ట్ర చేనేత కార్మికుల దురవస్థ

### పార్లమెంటులో తీర్మానపు కొట్టివేత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28 "మద్రాసు రాష్ట్రానికి కావలసిన నూలును సప్లయి చేయిస్తామని పరిశ్రమల సప్లయి మంత్రి హామీ ఇచ్చినప్పటికీ, కావలసిన సప్లయిలను ప్రభుత్వం అందచేయ లేక పోయింది. దీనివల్ల చేనేత కార్మికులల్లో తీవ్ర నిరుద్యోగ పరిస్థితులు, తిండిలేక మరణించటం జరిగినది ఈ విషయమై పార్లమెంటు చర్చించాలి" అని హెచ్. వి. కామత్ గారు నేడు ప్రతిపాదించిన విరామ తీర్మానాన్ని స్పీకర్ మవ్‌లంకర్ గారు తోసివేశారు

పత్తినూలు, మాయపట్టు నూలు దిగుమతులను స్వేచ్ఛగా ప్రభుత్వం అనుమతించనందుకు చర్చించాలనీ, దిగుమతి అయిన మాయపట్టునూలులో బెంబాయి, కలకత్తా వ్యాపారస్తులు బ్లాక్‌మార్కెట్ చేస్తున్న పరిస్థితులను చర్చించాలనీ ఆయన ప్రతిపాదించిన మరి రెండు తీర్మానాలుకూడా తోసివేయబడ్డాయి

ఈ తీర్మానాలను ప్రశ్నలరూపంలో కానీ బడ్జెట్ చర్చలో కానీ ప్రతిపాదించవలసి ఉన్నదని స్పీకర్ అన్నారు

## విశాఖపట్నం పోలీస్ ఉద్యోగి చర్య

### కౌన్సిలులో ప్రశ్న

చెన్నపట్నం, ఫిబ్రవరి 28 మండలి కౌన్సిలులో యీవాళ ప్రశ్నోత్తరముల సమయమున శ్రీ సి వీరభద్రరావుగారు విశాఖపట్నంలో డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటుగా కలిగిన ఒక పోలీసు ఉద్యోగి తన యిల్లును సబార్డినేటుజడ్జి ఉత్తరపు మేరకు జిల్లా మేజిస్ట్రేటుకు ఒప్పచెప్ప నిరాకరించి కోర్టు అధికారినికూడా ఎస్తోలుతో బెదరించినమాట వాస్తవమేనాయని అడిగిన ప్రశ్నకు బదులుగా మంత్రి మాధవమీనన్ గారు అట్టి చేష్టయేమి జరుగలేదనియు అందువల్ల చర్య తీసుకోవలసిన అవసరముకూడా లేదనిరి

### బేసిక్ ట్రయినింగ్ స్కూళ్ళు

విద్యామంత్రి శ్రీ మాధవమీనన్ నేడు కవున్సిల్లో శ్రీ మోతీ నారాయణరావుగారి ప్రశ్నకు సమాధానమిచ్చుచూ రాష్ట్రములో 48 బేసిక్ ట్రయినింగ్ స్కూళ్ళు వున్నవనియు 4240 మంది శిక్షణ పొందుచున్నారనీ 1950 ఆగస్టు వరకు రాష్ట్రములో 848 బేసిక్ స్కూళ్ళు వున్నవని తెలిపిరి

### క్షయరోగ విముక్తులకు సౌకర్యములు

మదరాసు, ఫిబ్రవరి 28 ఇనీటల ప్రభుత్వమువారు తాంబరములో క్షయరోగ విముక్తి పొందిన వారి కొరకు నిర్మాణమునకు సంబంధించిన ప్రతిపాదనను ఆమోదించి రనియు భవన నిర్మాణము జరుగుచున్నదని విద్యామంత్రి శ్రీ మాధవమీనన్ నేడు కవున్సిల్లో శ్రీ పి ఆర్ కె కర్మకు తెలిపిరి

### కర్నూల్ జిల్లా గ్రామంపై కమ్యూనిస్టు దాడి

కర్నూల్, ఫిబ్రవరి 27 బందికొట్కూరు తాలుకా రుద్రకోడూరు గ్రామమునకు గత బుధవారం సుమారు 32 మంది సాయుధ కమ్యూనిస్టులు వచ్చి గ్రామములో నున్న ఫారెస్టు రెస్టు హౌసును కాల్చివేసిరి అచ్చటినుండివారు అబ్బరాజు కుంటాగ్రామమునకు వెళ్లి అచ్చటనున్న ఫారెస్టు గార్డు, వారెరు బడిపంతులను, కొంతమంది గ్రామస్థులను సమావేశపరచి ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంతో సహకరించ రాదనియు రైతులు అడవుల్లోకి వచ్చి వారికి యిబ్బంది కలుగజేయరాదనియు తెలిపిరట. (పుట 8.)

## మదరాసు బడ్జెటుపై అసెంబ్లీలో చర్చ

### ప్రకాశంగారి విమర్శ

చెన్నపట్నం, ఫిబ్రవరి 28 కందస్వామి పిళ్ళగారు పోలీసులు యిప్పుడు ఖీరువులైపోయినారని నేడు అసెంబ్లీలో మాట్లాడుచూ చెప్పిరి

ప్రకాశం పంతులుగారు బడ్జెటుపై మాట్లాడుచూ ఇటుల తెలిపిరి "అరిక మంత్రి వాక్స్వాతంత్ర్యము పూర్తిగా ఇచ్చినామని బడ్జెటు ప్రసంగ లో చెప్పుకున్నారు పూర్తిస్వాతంత్ర్యము ఇవ్వలేదు వారి ప్రసంగములో గాంధీ, అరవిందుల స్మరణ చేయకుండేటి బాగుండెడిది, మంత్రులపై అరోపణల తీర్మానము తెచ్చినపుడు, వారు దాన్ని అణచివేయ సర్వప్రయత్నములు చేసినారు మీరు అతీర్మానమును చర్చ చేయనిచ్చి దేశశ్రేయస్సును కాపాడినారు ప్రజాభిప్రాయమును వారు మన్నిస్తున్నారా? మన్నిస్తే మీర సభలో ప్రవేశపెట్టుట కు అనుమతించిన తీర్మానమును ఎదిర్చెదరా? ప్రజాభిప్రాయమును అణచివేయువారు పరిపాలించుటకు అనర్హులు వారు ప్రజాప్రతినిధులా? లేక కింగ్ జార్జి మంత్రులా? ప్రకాశంగారి వైఖరిని అభినందిస్తున్నామని కుమారస్వామి రాజా వారి మంత్రులు తీర్మానం చేసుకున్నారు రాజ్యహక్కు—రాజ్యాంగం ఇచ్చిన హక్కును—కాదనడానికి వీరికి హక్కు ఎక్కడిది? వీరిక్కడ తప్పులు చేస్తున్నారు వారక్కడ తప్పులు చేస్తున్నారు వీరుచేసిన తీర్మాన ప్రజలకు సవాలు మీకు సవాలు ఎవరో 118 మంది? ప్రకాశంచేసిన అపరాధమేమి? 30 వ నిబంధనక్రింద ప్రకాశ గార్ని పార్టీను చిక్కిస్తామన్నారు విశ్వాసప్రయత్నించేవారు 118 మందికి మించి సభ్యులను ప్రోగుచేయలేకపోయినారు. రాజ్యాంగంఇచ్చిన హక్కుక్రింద, మీరుఇచ్చిన అనుమతిమీద నే నా తీర్మానమును ప్రతిపాదించాను ప్రతిపక్షనాయకులుకూడా అరోపణల తీర్మానము బలపరచి తమ గౌరవమును నిలబెట్టుకున్నారు ఎక్కడోకూర్చొని - హామీద అభిశంసనం చేస్తారా? నన్ను బలపరచిన ఇళ్ళయిబ్ గారిమీద చేసినట్లుగాదా?

సభ్యులహక్కులను రక్షించవలసిన భారం మీది నాలేళ్ళక్రితం పదవిని అక్కడ ఒప్పగించి మీరు ప్రజల శ్రేయస్సును రక్షిస్తారని ఇక్కడ కూర్చున్నాను ప్రకాశంగారు ముపలివాడు గనుక వదలిపెడుతున్నామన్నారు అంతకన్న పిగ్గుచేటు అవమానము లేదు (ఒకరు మీ ముసలివయస్సు అబద్ధమా?)

ప్రకాశం "అది నిజము గాదు అల్లా అన్నవాడు వాతోచచ్చి ఊర్చొని, పడిచి, పని చేయలేకపోతే సవాల్ చేస్తున్నాను (నవ్వు) పటేల్ గారూ, (పాపం చనిపోయినారు?) నన్ను అడిగారు నీ వయస్సు ఎంత అన్నాడు నా వయస్సు సంగతి ఎందుకులెండి అని చెప్పాను పిన్నవాడు వెళ్ళిపోతున్నాడు నాకన్న చిన్నవాడు పి ఆర్ రెడ్డి గతి చివాడు ఈ మంత్రులు ప్రకాశం నోరుమూయాలనుకున్నారు ఈ మంత్రులు ఎల్లా ఈ అరోపణలలో ఇరుక్కుపడ్డారో లోకానికి తెలుసు. చర్చ తిరస్కారతీ ఈ మంత్రులు రాజీనామా నిచ్చవలసివచ్చిపోనీ ఇక్కడ ఈ అరోపణల చర్చవల్ల ఒక ఫలితం కలిగింది తిరువాంకూరు ముఖ్యమంత్రి రాజీనామా నిచ్చినారు. అక్కడ ఒకమంత్రిపై ఒకరు అరోపణ తెచ్చారు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి తిరువాంకూరు వచ్చి వెళ్లాడు నారాయణపిళ్లై మళ్ళా రాజీనామా నిస్తున్నానని చెప్పి ప్రతిష్ఠ దక్కించుకున్నాడు గౌరవం గలవారు చేయవలసినపని అది

"ఈ మధ్య ఒకమంత్రి రైల్లో ప్రయాణం చేస్తూండగా ఒకపెట్టె కొడిపోయింది వేరే పెట్టెలోకి పొమ్మంటే నాకు రక్షణ ఎక్కడిది' అని ఆ మంత్రి అడుగుతాడా? ప్రజాప్రతినిధి అయినవాడు కాపువలసినదా? నాలేళ్లు పరిపాలన అయినాక ఈమాట అనడం శిక్షకరమా? అప్రతిభయా? అని అడుగుచున్నారు ఈ సభవారికి అది అతకునూనని చెబుతున్నాను"

### ఆర్థికమంత్రిపై కొత్త అరోపణ

తిరువాళ్ళ ఆహార కొరతనుగూర్చి ప్రకాశంగారు విమర్శించుచు, మంత్రిగారిని ఢిల్లీపోయి కేంద్రప్రభుత్వాన్ని ముష్టి అడుగుమని కాపవసభ్యులు సలహాచేయుట హాస్యాస్పదమనిరి వెనుకటిప్రభుత్వాన్ని పడగొట్టడమే దురదృష్టం 2 కోట్ల వసూలుచేసి ఉత్పత్తి చేయమన్న సంఘాలు స్థాపించగా రద్దుచేసిరి నెహ్రూప్రభుత్వంవారి స్వయం సమృద్ధి విధానమే విఫలమగునని చెప్పియు జీని 190 కోట్లు ఆహారదిగుమతులకు ఖర్చుచేయుచున్నారు నేటి ప్రభుత్వాలను వచ్చే ఎన్నికలలో తరిమివేస్తేగాని మోక్షంలేదు 7 కోట్లు నూతుల పథకానికి ఖర్చుచేసితివ నిరి నిజంగా అది నూతులకే ఖర్చయిందో లేదో, ఎంతలాభించిందో బడ్జెటులో కాపీరి ఇనీటలకు ప్రచారవాక్యాలు ఇట్టి పిర్యాలలాభించవని ఆరికమంత్రికి చెప్పుచున్నాను గ్రామాలవారు మిమ్మను నమ్మరు ట్రాక్టరులు ఏవిధంగా ఉపయోగించుచున్నారో చెప్పలేదు బ్జెటు బయలెల్లినకముందే ఆర్థికమంత్రి ఒకపూరులో 20 కోట్లు పెట్టుబడి ఖర్చులు చేయుదు మని కాపీరి అట్లు ముందుగా చెప్పవచ్చు కాని అంత తప్పుచేసినూడా యింకా రాజీనామా యివ్వకుండా, తప్పులు దుబారువుచేసినా, పదవి వదలక అట్టి మంత్రులు మనకు దొరికారు అని చెప్పి వ్యవధి మించిపోయినందున ముగించిరి

చిన్న కాపీరుగారు, యిది యీ శాసనసభయందు ఆఖరు బ్జటు అయినాగూడ శాసనసభ్యులు యీ బ్జటు చిర్చయందు శ్రద్ధవహించుటలేదు మాట్లాడేవారేయుండరు గనుక, మాట్లాడేవారికి ఎక్కువ వ్యవధి యివ్వాలనిరి ఈ బ్జటు త్రోడ్జా బ్జటు అనిరి అది వింటున్నంతసేపు విసుగునూ నుండెనవిరి కాంగ్రెసునాయకుల పొరబాటులవలన భారతదేశం దరిద్రస్థితికి వచ్చిందని కొన్ని పత్రికలలోనివార్తలను ఉదహరించిరి ఆర్థిక మంత్రిగారు కరకు గ్రంథమును ఉపన్యసించి కాని అంతకు పర్యవసిత విషయము

## ఆంధ్రమహాసభ కార్యవర్గ సమావేశము

చెన్నపురి, ఫిబ్రవరి 28 ఆంధ్రమహాసభ కార్యవర్గసభ్యులు విన్నకోట్ల ఇండియన్ రిపబ్లిక్ ఆఫీసులో గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి అధ్యక్షతన సమావేశమై భారత అధ్యక్షుడు శ్రీ కాళోజీ నారాయణరావుగారు ఇక్కడకు వచ్చినప్పుడు, ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సమస్యను పునరాలోచించమని విజ్ఞప్తిచేయ నిశ్చయించిరి

ఈ సందర్భములోనే భారతప్రధాని నెహ్రూగారివద్దకు రాయబారము పంపవలెననియు, ఆంధ్రరాష్ట్ర విభజన సంఘసభ్యులను కలుసుకోవలెననియు తీర్మానించుకొనిరి

ఆంధ్రమహాసభ అధ్యక్షుడు శట్టమంచి రామలింగారెడ్డిగారి మృతికి సంతాపమును వెల్లడించుచూ స్వరీయునిద్వాదశాహమైన మార్చి 7 వ పంతాపసభలు జరుపమని ఆంధ్రులను కోరిరి

### కర్నూలు జిల్లా కాంగ్రెసు ప్రతినిధులు

చెన్నపట్నం, ఫిబ్రవరి 28 కర్నూలు జిల్లాలో ఎన్నికలై ప్రకటించబడని కరువు ప్రతినిధులు పేర్లనూ కాంగ్రెసు అధ్యక్షులు ఆమోదించినారనియు, వారిపేర్లు ప్రకటిచెదరనియు తెలియుచున్నది

## మలయాలో భారతీయ కార్మికునికి ఉరిశిక్ష

సింగపూరు ఫిబ్రవరి 28 రబ్బరుతోట పనివాడుగా ఉన్న భారతీయుడు కరుప్పయ్యను ఈరోజున జోహోర్ బ్రహ్మాగా ఉరితీసినట్లు పి టి ఐ విలేఖరి వ్రాస్తున్నాడు.

విధ్వంసకారుల నిమిత్తం ప్రజలవద్దనుండి బలవంతంగా సొమ్ము తీసుకున్న నేరంపై కరుప్పయ్యకు మరణశిక్ష విధించబడినది

విధ్వంసకారుల చర్యల ఫలితంగా ఈ విధంగా ఉరితీయబడినవారిలో కరుప్పయ్య 122 వ వాడని మలయాప్రముఖ్య ప్రభుత్వం ప్రకటించింది

ఆ ప్రకటనలో ఇ కా ఇలా ఉన్నది: "1950 అక్టోబరులో కరుప్పయ్య ఒక రబ్బరుతోటకు వెళ్లి, అక్కడి కండక్టరును అతని జీతంలో పదవవంతు ఇమ్మని నిర్బంధించాడు కాని ఆ కండక్టరు నిరాకరించాడు అదేసెలలో కొందరు సాయుధులైన దోపిడిదారులు అతోటకుపోయి పనివారి బిజెంటిటి కార్డులు బలవంతంగా కవపరచుకుని, వారి గృహాలు తగులబెట్టారు తత్ఫలితంగా 40 వేల డాలర్ల నష్టం సంభవించింది

"ఆదోపిడిదారులు గుంపులో కరుప్పయ్యను చూడనందు చూచారు డిసెంబరు 8 వ తేదీని అతనిపై విచారణ జరిగింది మరణశిక్షపై అతడు అపీలు చేశాడు కాని జోహోర్ రాజు సంరక్షకుడు 1951 ఫిబ్రవరి 4 వ తేదీని కరుప్పయ్య అపీలు త్రోసిపుచ్చి, మరణశిక్ష ఖాయం చేశాడు.

ఏపీలేవు నీరు నాలదు తిండి నాలదు కూలు లెక్కువ, పట్టణగతి దొంగతనాలు ఈ ప్రభుత్వమే శాశ్వతంగా నుండదు గనుక, ముస్లిములు మున్నగు అల్పసంఖ్యాకులకు అన్యాయం చేయరాదు వచ్చే ఎన్నికలలో అబులు కలాం ఆజాదుగారు కాని ఒచేరుల్లాగారు కాని గెలువలేరు శాసుగూడా ఎన్నికగామని కెప్పిరి పనకటికి ఒక సుల్తానుగారికి తలకాయనొప్పిరాగా, తేళ్ల గ్రూపకంతో రుదుపేస్తే పోతుందని, అని తెచ్చినవారికి బహుమతి ఇస్తామని ప్రకటించారట ఒక పేదవాడు ఒక పెద్దమనిషి వదకువెళ్లి అతని సలహాపొంది ఒక మంత్రి సమాధి దగరకువెళ్లి ఒక గుండరలో సెంటువూసిన నువేసి ఉంచాడట తృటిలో కాపలసిన తేళ్లుకాగ కుండకు బాసిన గట్టి రాజాగారికి సమర్పించి బహుమతి సంపాదించాడట తనకు సలహా ఇచ్చిన పెద మనిషి వదకువెళ్ళి ఈ సలహా ఎల్లా కెప్పావనగా అతను "మంత్రులైనవాళ్లు దెయ్ దరికో ద్రోహంచేస్తారు ఎన్నో తిప్పలు చేస్తారు అందువల్ల ఇట్టి హింసలుపడతారు" అన్నారట ఆవిధంగా ఈ మంత్రులు అప్రాధాన్య చేయకూడదని చిదంబరంగారు హితవోసంగిరి

శ్రీ గుంటూరు శరసింహారావుగారు అదనపుజిల్లాలందు మునిసిపలు నగరాలందు లేదనింగ ఉండకూడదనియు నెల్లూరు నుండి విశాఖపట్నంవరకు విజ్యంగరవాణా స్వేచ్ఛగ పాగనిచ్చినచో విజ్యంగర అంతటా 24 క్లాసుండి తగ్గనవిరి ఇరుకు జిల్లాకాక ఫరగా నున్నది మునిసిపలు నగరాలందు లేదనింగ కొలగించినచో ఖర్చులుతక్కి ఫర తగగలదు 7 కుం॥ ల నుండి కేంద్రాలు అనులనుదున్నది ఇంకనైన క్రమేణ కేంద్రాలు తొలగించవలెను రామపాదసాగరు ప్రాజక్టునకు కేంద్రప్రభుత్వం సహాయం చేయలేదు జిల్లాలలో చిన్న ప్రాజక్టులున్నవి గ్రామాలందు రయితులవద్ద డబ్బున్నది ఈ చిన్న ప్రాజక్టులకు వారు బహుమతులు యివ్వగలరు రహాయసవు ఎరువుల ఫ్యాక్టరీ మదరాసు రాష్ట్రంలో స్థాపించాలి మనరాష్ట్రంలో పరిశ్రమలు పనుకబడియున్నవి నూలుమాత్రం అధనంగా తయారగుచున్నది కాని, అది మన నేత గాండ్రకు మిగులుటలేదు

ఆంధ్ర కేపరుమల్లు ప్రభుత్వంవారు వృద్ధిచేసి బాగుగ పని చేయించాలి అకరమయితే విదేశీ నిపుణులను తెప్పించాలి దామిగూర్చి బడ్జెటులో కూడ కేటాయించాలి మన రాజాగారు ట్రాంపులతో మన కారుమ్మత్తు చేయించాలనిరి ఇంజనీరింగు కాలేజీలు ఎక్కువగ స్థాపించాలి కరాకులలో మరొక ఇంజనీరింగు కాలేజియంకావాలి ఢిల్లీలో వలె ఎస్టిమేట్సుకమిటీ ఒకటి స్థాపించాలి వ్యయకర్చనసంఘంనేదిక పూర్తిగ అనుబంధపరచాలి జిల్లాగ్రామాల్యాలలో మోటారు లాంచీలు చిన్నవిపోవుటకు వీలుగాకూర్చాలి

ఉద్యోగాల విషయంలో ఆంధ్రులకు 80% వంతు ఇస్తామని జి ఓ యిచ్చినవలజారీ చేసినిరికాని, అది అమలుజరగలేదు సరిగా అమలుజరపాలి సేల్సుటాక్సు 1% వంతు తగ్గించాలి ఒకేవస్తువుకి విక్రయంపన్ను కొనగోలుపన్నుగూడ వసూలుచేయ రాదనిరి.

[illegible]

## ప్రకృతిసంపద ఇంజనీర్ల బాధ్యత

### ఖమ్మం ముఖ్యమంత్రి ఉద్యోధ ప్లానింగు కమిషన్ జాబితాలో రామపాదసాగర్ ప్రాజెక్టు

మదరాసు, ఫిబ్రవరి 28 "రామపాదసాగర్ ప్రాజక్టునందు భాశ్యోత్పత్తి అవకాశాలు, విద్యుచ్ఛక్తి అవకాశాలు తిగ్గించకుండ ఖర్చులు తగ్గించి నిర్వహించుటకుఅవసరాలు పరిశీలింపబడుచున్నవి ఇది ప్లానింగు కమిషను జాబితాలో చేరగలదు. అని మదరాసు హామీదేశ ఛీఫు ఇంజనీరు శ్రీ ఎం ఎస్ తిరుకులయ్యంగారు నిన్న సాయంకాలం వ ఇ ఇంజనీరుల సంఘ 28 వ వార్షికసభయందు అధ్యక్షతవహించి నుడివిరి సభ రాజాజీ హాలులో జరిగెను కార్యదర్శి యు ఆనందరావుగారు స్వాగతోపన్యాసము కొనసాగిరి వ్యవసాయశాఖమంత్రి, ప్రధాన న్యాయమూర్తి, ఇండియా ఇంజనీర్స ఇన్స్టిట్యూటు అధ్యక్షులగు కె పి. బక్లెగారు సభకు వచ్చియుండిరి

మదరాసు ప్రధాన మంత్రి కుమారస్వామి రాజాగారు ప్రారంభోపన్యాసము చేశారు, దేశంయొక్క ఆర్థికాభివృద్ధి ఇంజనీరులు శాస్త్రజ్ఞుల సమర్థత తెలివితేటలపై ఆధారపడియున్నదనిరి ఆహారకొరత తీర్చుటకు సస్యాభివృద్ధి విధానం కొనసాగించబడుచున్నది. ఇక మన దేశంలో సాగు కాకయున్న భూమి చాలా యెక్కువగ మిగులలేదు కనుక, సాగగుచున్న చోట్లనే యెక్కువ పండించేమార్గాలరయవలెను సరులపై ప్రాజక్టులు నిరాటంకంగా కొనసాగించవలెను చెరువుల మరమ్మత్తు చురుకుగ కొనసాగించవలెను ఈ పనులన్నింటి యందు ఇంజనీరులు దేశాభిమానంతో పని చేయవలెను వారి కృషిఫలితం మానవకోటి అంతా అనుభవించును ఢిల్లీలో జరిగిన ఇంజనీరింగు ప్రదర్శనమునందు మన రాష్ట్రపు ఇంజనీరులు గాంచినఖ్యాతికి వారినభినందించుచున్నాను ఇంజనీరు లందరు అన్యోన్య సహకారంతో పని చేయుటకు యిట్టి సంస్థ బాగుగ తోడ్పడగలదు అని ప్రధాని తెలిపిరి.

అధ్యక్షులగు ఎం ఎస్ తిరుకులయ్యంగారు, రోడ్లమరమ్మత్తు నందు శ్రద్ధ వహించవలసినదనిరి, కాంక్రీటు రోడులు వెడెనబోయి ఖర్చు తగుటేగాక అవి ఎక్కువ కాలం ఉండి మరమ్మత్తుఖర్చులు కూడ తగ్గగలవనిరి

### తుంగభద్ర ప్రాజక్టు

తుంగభద్ర ప్రాజక్టు గూర్చి చెప్పుచు దీని వల్ల బళ్ళారి కర్నూలుజిల్లాలలో 8 లక్షల ఎకరాలకు, హైదరాబాదులో అన్నియకరాల త్రాగుత్తడానికు నీరులభించును కాని, రెండు రాష్ట్రాలలో 78 వ మైలు నీట మునుగునని యు, అందు కొన్ని దేవస్థానములు, గ్రామాలు మార్కెటులు మున్నగునవి మునిగిపోతప్పదనియు కెప్పిరి అల్లూ పట్టపోయి వారందరికి పరిహారోట ప్రభుత్వంవారు తగు యేర్పాటు అన్నియు చేయుచున్నారనియు, మరియుత్మున్నవల్లి, హంగరి, బొమ్మనవల్లి గ్రామముల చుట్టు వీరికి నివాసము లొసంగి, అడివులు కొట్టి బులుడోజరుల ద్వారా సాగు పదుపాయములు కలించుచున్నారు గృహనిర్మాణానికి గూడా 10 సెంట్లు ఇంటికి 8 సెంట్లు పెరటికి, 8 సెంట్లు కాకాణాకు ఫాక్టరీలకు తగినంత స్థలం యిస్తున్నారు

"వారు స్వంతయిండ్లు గట్టుకొనుటకు పరికరాలు ఋణములు యిచ్చి, అని పూర్తి అయ్యేవరకు ప్రభుత్వంవారి తాత్కాలిక నివాసములందుండ వచ్చునని రి

రామపాదసాగరు ప్రాజక్టు ప్లానింగు కమిషను జాబితాలో చేరవచ్చును ప్రాజక్టునందు ముందు తలపెట్టినపేరకు ఆహారోత్పత్తి, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవకాశములు తగ్గించకుండ, పడవల కాల్వలు లడ్డము గేట్లు మున్నగు ఖరీదయిన కట్టడములు మానివేసి ఖర్చులు తగ్గించుటకు తగు దేర్పాటులు జరుగుచున్నవి పడవల కొరకు రూ 8 కోట్లు ఖర్చు గలుగు వాటివల్ల రాబడి 1 లక్ష మాత్రే ఈమార్పువల్ల మొత్తం ప్రాజక్టు ఖర్చు రూ 180 నుండి 100 కోట్లకుతగుమట పుకారులు పోయుటయందు తరిగిన కష్టసాధ్యమగు పనులు జరుగవలసిన చోట నిర్మాణపద్ధతులు మార్చుటవల్ల యీ పెద్ద ప్రాజెక్టునకు తగినంతమంది ఉద్యోగులు పనివారు సరకు దొరకదను ప్రతిబంధకం దాటవచ్చును మొదటి 8 సం॥ లో సాంకేతిక సమర్థత యించుక సంపాదించిన చాలును అది ట్రూమనుగారి జాబులవిధ సహకార కార్యక్రమంద్వారా లభించగలదు కుడిప్రధాన కాలువతరువాత, మన ఉద్యోగులు పనివారు అనుభవం సంపాదించగలరు"

ఇంజనీరింగు కాలేజీలందు కాలం గేంగ్ చదువులో మూడోతేదు, అన్ని రకాల ఇంజనీరింగు అనుభవము కాలేజీలోనే విద్యార్థికి లభించునట్లు చూడవలెననిరి

యు ఆనందరావుగారు వందనము తల్పించుటతో సభ ముగిసెను

## ఫ్రెంచి మంత్రివర్గ రాజీనామా?

పారిస్ ఫిబ్రవరి 27 ఫ్రెంచి ప్రధాని ప్లవాన్ నేటిరాత్రి అధ్యక్షుడు ఓరియోల్ కి తన మంత్రివర్గ రాజీనామాను అందజేశినట్లూ, దానిని ఆయన అంగీకరించటానికి నిరాకరించినట్లూ అభిజ్ఞవర్గాలవల్ల తెలియవచ్చినది

ప్రస్తుతం పార్లమెంటులో ఎన్నికల పద్ధతిని మార్చే విషయమై జరుగుతున్న తీర్జనభర్జనల ఫలితమే ఇదని తెలుస్తున్నది ఇంతకు ముందే ప్రధాని ప్లవాన్‌వల్ల పార్లమెంటు 37 కోట్ల సంఖ్యాబలంతో విశ్వాస ప్రకటన తీర్మానాన్ని ఆమోదించి ఉన్నది

ప్రభుత్వం డబుల్ బాలట్ పద్ధతిని ప్రతిపాదించగా మితవాద ప్రతినిధి సింగిల్ బాలట్ పద్ధతిని ప్రతిపాదించారు దీనిమీద తర్కం జరిగి చర్చ ప్రభుత్వ భవిష్యత్తును నిర్ణయించునది.

## శాసనసభల కాంగ్రెసు పార్టీ తీర్మానం

### ప్రకాశంగారి అభిప్రాయం

చెన్నపట్నం ఫిబ్రవరి 27 శ్రీ ప్రకాశం పంతులుగారు శాసనసభల కాంగ్రెసు పార్టీ తీర్మానమును గూర్చి ఇటుల తెలిపిరి — 'నిన్న సాయంకాలం కుమారస్వామి రాజాగారి ఆధిపత్యాన జరిగిన పార్టీమీటింగులో చేసిన తీర్మానములను పరిశీలించినవెడల అవి మంచిబుద్ధితోగాని, న్యాయబుద్ధితోగాని చేసిన తీర్మానములు కావని క్రోధబుద్ధితో ఏదోఒకటి వ్రాసి కసితీర్చుకోవలెనని ఉద్దేశించి చేసినట్లు స్పష్టపడుచున్నది ఏలనగా ఎలెంబాలో పార్టీ నిబంధనప్రకారం భిన్నమతగా నడిచినవంకకు కామీదను ఇతర స్నేహితులమీదను 30 వ నిబంధనప్రకారం మెంబర్లను సమావేశంచేసి, పార్టీనుంచి మమ్మల్లను బహిష్కరించుటకు తీర్మానించేటందుకు పార్టీ సమావేశం చేశామని ఎలెండాలో వ్రాసినారు 30 వ నిబంధనలో మొత్తిలో మూడిట రెండుపాళ్లు ఆ మీటింగులో ఉంటే తగు కారణములు ఉంటే, పార్టీలో నుంచి వెళ్లగొట్టే తీర్మానం చేసిన డవలసింది కుమారస్వామి రాజాగారు, వారి స్నేహితులు సమావేశమై లెఖ్ఖచూసుకుంటే 118 గురు కంటె ఎక్కువ లేకపోయినారు మొత్తం పార్టీసభ్యుల సంఖ్య 206 అందులో రెండోవంతు సంఖ్య పూర్తిఅగుటకు 188 మంది సమావేశమై ఉండవలసింది 188 రాకుండా 118 వచ్చినపుడు కుమారస్వామి రాజాగారు, వారి మిత్రులు చేయవలసినపని ఎలెండాలో చెప్పినప్రకారం

# రాష్ట్ర ఆహార పరిస్థితి

## అసెంబ్లీలో బడ్జెట్ చర్చ

### సభ్యుల విమర్శ

మద్రాసు, ఫిబ్రవరి 28 నిన్న మధ్యాహ్నం రాష్ట్ర అసెంబ్లీ సమావేశమయినపుడు శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ తమ ఉపన్యాసమును కొనసాగించుచు, చిత్తూరులో ఎండిపోయిన పంటవు గర్భములందు మాతులు త్రివ్వించాలని గ్రామాలు పరిగ వినియోగించుక కాలవామం పట్టించుచున్నారనిరి వెంకటగిరి శాసనసభ్యులు 150 ఎకరాలు తమ జిల్లాలో ఇతరులకిచ్చి వేసి రవియం కలక్టరు వారి చలేక పోయిరనియు, అట్టివి వారించే మారం ఆలోచించాలనిరి ఆ వ్రతులు అభివృద్ధికి 1 కోటి ఖర్చుచేస్తున్నారు కాని చిత్తూరుజిల్లా అందు వేర్పుబడలేదనియు, తిరుపతి ఆస్పత్రి యాత్రికుల భోజకార్యరము వృద్ధిచేయాలని కోరిరి ఎత్తూరు నగరానికి వీటివసతులు వృద్ధిచేయ గోరిరి గ్రామపరిశ్రమల అభివృద్ధికి నెల్లూరు తిరుచిలిల్లాలు మాత్రమే పేర్కొనిరి గాని చిత్తూరుని విడచిరి సాహిత్య ప్రోత్సాహం విషయంలో చిత్తూరును మరువరాదు చిత్తూరు తెలుగుప్రాంతం కాదు, అరవం కాదు కన్నడం కాదు, పాకిస్తాను కాదనిరి (ఒకరు—అది పూర్తిగ తెలుగు) తాతాచారి—రాయలసీమ అంతా అవసరాన్ని బట్టి తెలుగుప్రాంతం కానపుడు కాదు (నవ్వు)

హుస్సేనుగారు, ఆహారపరిస్థితి తృప్తికరంగా లేదని చెప్పుచు, చీకటిబజారు బహిరంగబజారే కాక, యింకా అనేక రకాల మార్కెటులు ధరలనుబట్టి రకంవారీగా నున్నవని చెప్పిరి విదేశాలనుండి పశాలలో బియ్యం తెప్పించియున్నచో రేషను తగ్గించవలసిన అవసరముండేదికాదనిరి వ్యవసాయం పూచీఅంతా ప్రభుత్వంవారే తీసుకొని ట్రాక్టరుల ద్వారా దున్నించి ఎక్కువ పండించాలని సూచించిరి ప్రాథమిక విద్యా బాధ్యతలే ఎక్కువ శ్రేదవహించాలనిరి కయోజన విద్యుత్తు కనీసం ఒకకోటి రూపాయలయినా పెచ్చించాలనిరి

ఎల్ సి వయసుగారు నూతన శాసన సభలో అల్పసంఖ్యాక వర్గాలకు తగిన ప్రాతినిధ్య ఉండదేమోయని భయము గలదనిరి క్రొత్తవన్నులు విధించనందుకు మంత్రిగారిని అభినందించుచు, అత్యవసరవస్తువులపై సయిసా సేల్సుటాక్సు తగించవలసిందనిరి దక్షిణకనరాసు అన్ని విషయాలందు మలబారుజిల్లాతో చేర్చక ప్రత్యేకం గా చూడాలనిరి. సామాన్య పంట్లకు సహాయం చేయుటకు ప్రభుత్వంవారు ఋణములు చేయాలని సూచించిరి

రఫీ ఉద్దీను అస్సారిగారు (నెల్లూరు) తమ జిల్లానుండి వచ్చిన ఆర్థికమంత్రిగారు తమ నాలుగవ బడ్జెటులో ముందువచ్చే ప్రభుత్వాలకు సూచనా తరువాతి దినం దుకు అభినందించిరి అల్పసంఖ్యాకవర్గాలు నూతన శాసన సభకు ఎన్నుకోబడుట అసంభవంకనుక అధిక సంఖ్యావర్గ వారు తగు అవకాశాలు కల్పించి గిన అభ్యర్థులను ఎంచాలనిరి దేశంలో శాంతిభద్రతలు కాపాడినందుకు పోలీసువారి నభినందించి పోలీసుశాఖయందున్న ముప్పైమంది ప్రభుత్వ క్రిరజాలవయింది కనుక, వారిపై నిషేధం తొలగించి అర్హతనుబట్టి ప్రమోషనులు యివ్వాలనిరి పోలీసు వారి అత్యాచారాలనుగూర్చి ఫిర్యాదులు లేవనియు, రాకుండా చూడాలనియు సూచించిరి ప్రభుత్వోద్యోగులు తిరిగి నిరంకుశాధికారాలు వెలయించకుండా చూడాలి జమీందారీలను రద్దుచేయడం, మెట్టూరుసర్వేసులను తగ్గించేసి నుట మున్నగు చర్యలందు విశేషబనం వలన ప్రజలకు చాలా కష్టం కలుగునుగనుక భూమి కొలతలు సంస్కరణలు చట్టము గూర్చి గూడ అంతే దీనివల్ల చాలమందికి ఇష్టం కలుగును భూములమీద పెట్టుబడి పెట్టుటకే ప్రజలకు భయంగానుంది, గనుక ప్రభుత్వం వారి విధానం ఎప్పటికా తెలుపవలెనని న్యాయశాఖ విభజన ప్రకటించి సబు మేజస్ట్రీటుల జీతాలు 200 నిర్ణయించుట కాలదని యింకా పెంచాలనియు సూచించిరి సబు డివిజనును మేజస్ట్రీటు పదవులకు గూడ న్యాయవాదివృత్తి యందున్నవారిని నియమించాలనిరి

విద్యాభోధన విషయమున మాతృభాషలో బోధించే సౌకర్యము ముస్లిములకు ప్రభుత్వ పాఠశాలలందే గలదు, యితర విద్యా సంస్థలలో గూడ వర్తింపజేయాలనిరి

శ్రీ నాగప్ప మాట్లాడుచు ఈ బడ్జెటు ఎవరికి లాభకరముగ లేదనిరి కరువు గురించి చాల ఏకరువు పెట్టినా నివారణ మార్గములు గురించి సూచన ఏమీలేదు 16 కోట్ల మంది 60 కోట్ల ఆదాయం పెరిగింది ఆదాయముతో పాటు ప్రజల కష్టములు గూడ పెరిగినవి రాయలసీమ అభివృద్ధికి డబ్బు ఇవ్వకపోగా రాయలసీమ గురించి ఒక్క మాటయైన లేదు ఒక్క తుంగభద్ర ప్రాజెక్టు తప్ప ఇంకో ఆశ ఏమీ లేదు అదైనా ఈ ప్రభుత్వ హయాములో కాలేదు సర్ ఆర్థర్ హోప్ కాలములో వచ్చింది కృష్ణా పెన్నార, కొత్తి కనుమ ప్రాజెక్టు గురించి పరిశీలన జరుగుతున్నదనిరి ఈ పరిశీలన పూర్తి అయ్యేసరికి ఈ సభవారి జీవితము పూర్తి అవుతుంది. ఆర్థిక మంత్రి వారిజములకు స్మశాన ఏర్పాట్లు చేసినామని మోరార్జీగ చెప్పిరి చచ్చిన తరువాత కూడ వారిజనులను వేరుగ తీసుకెళ్ళవలసినదేనా నా అభిప్రాయము అదిగాదు సమర్థులకు వారిజనులకు అన్నీ సమపాళ్లుగ వుండవలెను ప్రభుత్వోద్యోగులకు ఇచ్చిన ఇంటి అలవెన్సు తప్ప ఈ బడ్జెటులో చెప్పకోతగది ఏమీలేదు బనగానపల్లి సాందూరులకు కిస్తు తగ్గింపు గానిని రాష్ట్రములో చేర్చుకొన్నప్పటి నుండి ఇవ్వవలె ననిరి.

ఇక హరిజనోద్ధరణ గురించి చూదామా అనేక హాస్టళ్లను డబ్బు లేదని చెప్పినందున మూసివేయు వంసి వచ్చింది మంత్రిగారు 118 లక్షలు ఇచ్చామనిరి 90 లక్షల మందికి 118 లక్షలు ఇచ్చిరి తలకు రూపాయి వరకు అవుతుంది రూపాయితో వీరు ఉద్ధరించేది ఏమిటి ఇదంతా కళ్ళ నీళ్లు తుడిచే వ్యవహారము చదువుకున్న హరిజనులకు ఉద్యోగము ఇవ్వరు గ్రామములలో హరిజనులకు రక్షణ ఏమీలేదు హరిజనుల హత్య జరిగినా దిక్కు లేకుండా వున్నది హరిజనోద్ధరణకు ఇంకా ఎక్కువ డబ్బు కుంజబలెననిరి.

### కాశేశ్వరరావుగారి సూచన

శ్రీ ఎం రామస్వామి మొదల్యారుగారు కేంద్ర ప్రభుత్వంవారు బొంబాయి రాష్ట్రమునకు 10 లక్షల టన్నుల ఆహారధాన్యాలు ఒనంగి మదరాసుజిల్లాకు 5 లక్షల టన్నులు మాత్రం యిచ్చుటవల్లనే కేంద్ర ప్రభుత్వంలో మనకు పలుకుబడి చాలదని బుజువవుచున్నదనిరి

ఉత్తర ఆర్కాటు జిల్లాలో పాలారు లోయనుండి విద్యుచ్ఛక్తివల్ల నీరుతీసి సాగు చేయించాలనిరి ధరలు తగ్గించే యేర్పాటులు చేయాలి దేశీయవైద్య విద్యార్థులకు తగిన విద్యాసౌకర్యము లివ్వక సవతి బిడ్డలవలె చూచుట న్యాయం కాదనిరి

శ్రీ వరదాచారిగారు, భారతదేశమునకు స్వాతంత్ర్యం వచ్చిన వెన్వెంటనే కరువువల్ల బాధవచ్చుట దురదృష్టమనియు కరువువల్ల చనిపోయినట్లు కొందదని మూర్చి రిపోర్టులు వచ్చినా విజంగా కరువువచ్చుటలేకుండుట యింతవరకు అదృష్టమనిరి ప్రభుత్వంవారు బడ్జెటులో మంచి ఆదర్శాలు చూపారిగాని అవి సమర్థతతో నిర్వహించగలరో లేదో చూడవలసియున్నదనిరి

శ్రీ అ కాశేశ్వరరావుగారు, కమ్యూనిస్టుల ఉపద్రవం తగ్గిపోయిందని, అనుకోరాదని ప్రస్తుతం కమ్యూనిస్టుల చర్యలు ఎక్కువగా వినరాకున్నా, ఆ ఉపద్రవమునుగూర్చి రగిలోగించుటకు ప్రభుత్వంవారు కృషిచేయాలి కాంగ్రెసు పొలనయందుకూడ ప్రజలు సుఖదభివృద్ధి పొందగలరని రుజువుచేసి, కమ్యూనిస్టుల దురభిప్రాయములు తొలగించి, వారిని శాంతి మార్గములకు మరల్చవలెను తెలంగాణాలోను, ఆంధ్రదేశములోను కమ్యూనిస్టు ఉపద్రవం పూర్తిగ తొలగాలంటే ఆంధ్రరాష్ట్రము స్థాపించి విశాలాంధ్ర రాష్ట్రమునూ వెంటనే స్థాపించవలెను, ఆంధ్రులు ఉత్సాహోద్రేకములు కలవారు స్వాతంత్ర్య సంపాదనకొరకై ముందంజవేసి పోట్లాడి సంపాదించిన పిదపకూడ ఆంధ్ర రాష్ట్రం నిర్మించక పోబట్టియే ఆంధ్రులు అంతర్మథ్తి పొందియున్నారు

వారిలో రాజకీయ భిన్నాభిప్రాయాలకు తగవులకు మూలకారణము దక్షిణాది ప్రాంతాల అవసరములను బాగా ఎరింగిన రాజగోపాలాచారిగారు ఆంధ్రరాష్ట్ర శీఘ్రస్థాపనకుకృషి చేయుదునని ఆశించుచున్నాను

ఆంధ్రరాష్ట్ర నిర్మాణము జరుగకపోయినా రాష్ట్ర ప్రభుత్వంవారికి దోషమనుటకువీలు లేదు సంబేహంలేదు అని కాశేశ్వరరావుగారనిరి

పి కందస్వామి పిల్లైగారు ప్రసంగించిన ఎదప సభ నాటికి ముగిసెను

సాయంకాలం శ్రీయుతులు అమ్మన్నరాజా గారును, తదుపరి బీగం అమీరుద్దీనుగారును కొలిచేడువు అధ్యక్షస్థానం అలంకరించిరి

### రైస్‌పుల్స్ రద్దు

చెన్నపట్నం, ఫిబ్రవరి 27 ఆంధ్ర ప్రాంతంలో, విశాఖపట్నం జిల్లాలలోని కొన్ని పట్టణాలలో ఉన్న రైస్‌పుల్స్ పదవిని రద్దు చేస్తూ మద్రాసుప్రభుత్వం ఉత్తరవు చేసినది. గుంటూరు, విజయవాడ, రాజమండ్రి మొదలైన కొన్ని పట్టణాల్లో స్టాట్యూటరీ రేషనింగుకు ప్రవేశపెట్టబోన్నారు

# వెంకట్రావు సంజీవరెడ్డి గార్ల పర్యటన

## బరంపురంలో ఘన సన్మానం

బరంపురం, ఫిబ్రవరి 24 నిన్న సాయంకాలం కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారు మద్రాసు మద్యనిషేధ శాఖా మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు, బరంపురానికి పలాపామండి వచ్చిరి వారిని యిచ్చటి ఆంధ్రకాంగ్రెసు నాయకులు శ్రీ నాళికృష్ణారావుగారూ శ్రీ జన్నెల కృష్ణమూర్తిగారు శ్రీ వైశ్యరాజు నారాయణమూర్తిరాజుగారు మొదలైనవారు, ఉత్కళ కాంగ్రెసు నాయకులు శ్రీ కామాక్షీ ప్రసాద కర్మగారు, శ్రీ బాసుపాత్రోగారు మొదలైనవారు, మ్యునిసిపల్ హారులవద్ద కలసి, పూలమాలలంకృతులను చేసి, ఊరేగింపు పుతోటపుక్ హాలువద్దకు తీసుకొనివచ్చిరి టవున్ హాలులో శ్రీ కామాక్షీ ప్రసాద కర్మగారు (గంజాంజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు) అధ్యక్షతక్రింద బహిరంగ సభలో శ్రీ వెంకట్రావు గారుపన్యసించిరి వారు తెలుగులో ఉపన్యాసం ప్రారంభించగానే కొందరు పిఠాపురులు, తెలుగు తెలియదు, ఇంగ్లీషులోగాని హిందీలోగాని మాట్లాడవలసిందన్నారు హిందీ తపకు ఉపన్యాస మిచ్చుటకు రాదనియు, ఓడ్రం అసలేరాదని తెలుపు యిక్కడి ఓడ్రులకు కూడా తెలియదని సెప్పుచు తెలంగాణే ఉపన్యసించబోగా మరల అభ్యంతర పరుస్తు కొందరు లేచిరి శ్రీ వెంకట్రావు గారు, ఆప్పుడు, సభలో, ఎంతమంది కి తెలుగు తెలుసునో, గాంధీగారిని స్మరించి సత్యం చెప్పవలసిందని కోరగా చాలామంది చేతులెత్తగా, నూటికి 75 మందికి తెలుగు తెలిసినట్లుగా బోధపడుతుంది, అయినా "మైజారిటీ" తృప్తిపరచడానికి ఇంగ్లీషు వేమాట్లాడెదనని చెప్పి, ఇంగ్లీషున మాట్లాడిరి శ్రీ వెంకట్రావుగారు ఆహార సమస్య విషయమై చెప్పుతూ రేషనింగు అమలు పరచటంలో, ఇంగ్లండ్ ప్రజల మాదిరిగా ప్రభుత్వ స్థితిగతులు నించి భారత దేశంలోకూడా ప్రజలుసహకరించాలనిరి

వెంకట్రావుగారు గంజాం జిల్లా కాంగ్రెసు కార్యకర్తల సభలో కొంతసేపు గడిపి పట్టణ ఆంధ్ర కాంగ్రెసు కార్యాలయమున్న ఆంధ్ర భాషాభివర్ధని సమాజానికి వచ్చారు. అచ్చట పట్టణ, తాలూకా, ఆంధ్ర కాంగ్రెసు సంఘాల తరపున శ్రీ జన్నెల కృష్ణమూర్తిగారు, శ్రీ ఎం. రమణారావుగారు, వారికి శ్రీ సంజీవరెడ్డిగారికి, మెమొరాండము యిచ్చిరి అందులో ఆంధ్ర కాంగ్రెసు సంఘాలను ఉత్కళ ప్రభుత్వం, కాంగ్రెసువారు అశాస్త్రీయ సంఘాలుగా భావిస్తున్నారని తెలియజేసిరి శ్రీ వెంకట్రావుగారు యీ విషయమై చెప్పుకూ "ఆంధ్ర కాంగ్రెసు సంఘాలను దర్శించుటకు మీరు ఐయిలు దేరకున్నారని మాకు తెలియచుచ్చినది తప్పు ఘాలు అశాస్త్రీయమైనవి అందు చేత బరంపురం కార్యక్రమం మానివేయండి, అని కొందరు నాకు ఉత్తరములు వ్రాసిరి ఈసంఘాలు కాంగ్రెసు వర్కింగు కమిటిచే గుర్తించబడినవి కనుక అశాస్త్రీయములు కావు అని వారికి నేను జవాబులిచ్చి యిక్కడకు వచ్చాను" అని చెప్పిరి సింగుభూమ్‌లో ఉత్కళ కాంగ్రెసు సంఘాలుండుట అశాస్త్రీయమని కాంగ్రెసు చెప్పినప్పుడు, యిచ్చట ఆంధ్రకాంగ్రెసు సంఘాలే ఉండకూడదని వారన్నారు శ్రీ పూడిపెద్ది సత్యనారాయణగారి వందనార్పణతో యిచ్చట సమావేశము ముగిసినది

తరువాత ఆంధ్రవిజ్ఞాన మిత్రమండలివారు శ్రీ వెంకట్రావు, సంజీవరెడ్డిగార్లకు, సన్మానపత్రము సమర్పించిరి మంగళి అధ్యక్షులు శ్రీ ఎం వి రమణారావుగారు సన్మానపత్రము చదివి సమర్పించిన తర్వాత వెంకట్రావుగారు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రం లేకపోవటం గూర్చి విచారిస్తూ, ఎలాగయినా సంపాదించే ప్రయత్నంలో ఉన్నామని పురమంటు ఒకటే ఏర్పడితే అంతేపురం కట్టుకోవచ్చునని ఆ ప్రదేశాన్ని తర్వాత విశాలాంధ్రకొరకు పోరాడుదామని చెప్పిరి శ్రీ సంజీవరెడ్డిగారు కూడా మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రం కొరకు ప్రయత్నం ఎక్కడవరకు సఫలమవుతుందో, ఎన్నికల లోపుగా వస్తుందో రాదో చెప్పలేమంటు యిచ్చట యీలాంటి సంస్థలు, ఆంధ్రవిజ్ఞానం కొరకు పాటు పడుట ప్రశంసనీయ మనిరి

శ్రీ వెంకట్రావు సంజీవరెడ్డిగార్లకు శ్రీ నాళి రామకృష్ణారావుగారు రాత్రి విందు చేసిరి రాత్రి మెయిలులో శ్రీ వెంకట్రావు గారు కలకత్తా వెళ్లిరి శ్రీ సంజీవరెడ్డిగారు యీప్రాంతాన్ని మద్రాసు వెళ్లిరి

# నూలు దొంగవ్యాపారం

మగళగిరి పోలీసువారు బ్లాకు మార్కెటులో 10 పెట్టెల నూలుకొని పర్మిటు లేకుండా తీసుకొని వెళ్లుచున్న నలుగురిని అరెస్టుచేసి నూలు స్వాధీనపరచుకొని వారిని గుంటూరు తీసుకొనివెళ్ళిరి

### ఫ్యాక్టరీచట్టంక్రింద శిక్షలు

విజయవాడ, ఫిబ్రవరి 31 1949, 1950 ఫ్యాక్టరీచట్ట నిబంధనల ననుసరించి గవర్నర్ పేట అరణ రెస్టారెంటో మేనేజర్ ఎ అయ్యావరాజాగార్కి 100/ లు గాంధినగర్ గాంధిశేఖ్ మేనేజర్ ఎ శ్రీనివాసరావు గార్కి 25/ లు జరిమానా విధించెను

### పామర్రులో కవుల సన్మానము

పామర్రు ఫిబ్రవరి 26 మైనేని రామకోటయ్యగారి అధ్యక్షతను స్థానిక బోర్డు హైస్కూలులో ఇటీవల జరిగిన సభలో కవులు తుమ్మలపల్లి సీతారామమూర్తిచౌదరి కాటూరి వెంకటేశ్వరరావుగార్లకు సన్మానము జరిగినది టి సుబ్రహ్మణ్యం, కోగంటి సుర్గా మల్లికార్జునరావుగార్లు కవులను ప్రశంసించిరి ౫ వ ఫారము విద్యార్థులు చౌదరిగారికిని, ౬ వ ఫారము విద్యార్థులు వెంకటేశ్వరరావుగారికిని శాలువలను బహూకరించిరి

తూర్పు గోదావరిజిల్లా పేనేకొత్తాంగ్రెసు కార్యనిర్వాహకవర సమావేశము మార్చి 8 వ తేదీ శనివారంమధ్యాహ్నం గుడుర్లగ్రామంలో పేనేకొత సహకారసంఘ భవనమున జరుగును

# గుంటూరులో రేషనింగ్‌కు ప్రాతికూల్యము

## ఆహారమంత్రికి ప్రజల విన్నపము

మద్రాసు, ఫిబ్రవరి 26 ఈ పురజనుల తరపున వి సత్యనారాయణగారు, ఆహార మంత్రి శ్రీయుత్ విశ్వోరియాగారికి దిగువ అంశములు కల నివేదికను ఈ 19 న అందచేసిరి

లోగడ ఈ పట్టణములో రేషనింగు అమలు పందర్భములలో వితరణలేని విధమున డిపో లైసెన్సులు ఇచ్చి యున్నందున, వాని నిర్వహణ భారము యితరుల హస్తగతమైనదురాశ పరులకు ప్రవేశమేర్పడినది ఈసారి రేషని గు అమలు జరపుట తిప్పనిపరిణామయిన డిపో లైసెన్సులు ఆర్థిక సోమత, నిజాయితీలు కలవారికే యీయవలెను ప్రతి డీలరువద్ద కనీసము రు 5 వేలు డిపాజిటుగా తీసుకోవలెను బియ్యపు చిల్లర వర్తకులైన డిపో యజమానుల కూడలితైన 'పూలు' విధానము వలన బియ్యపు నిలవలకు వలపన పెట్టుబడి లేకపోవు చున్నది బోకు వ్యాపారులున్నప్పుడు, వారికిగల ఆర్థిక బలముద్వారా బియ్యపు నిలవలు వుంచేవారు వారు లేగిపోగా, తిక్కువ మొత్తములలో మాత్రమే పెటుబడులు పెట్టిన 'పూలు' సభ్యులు ఎప్పటి కవసరమైన బియ్యపు మొత్తములనే అప్పుడు పలచేయు లేక పోవుట సంభవించుచున్నది అన్యమార్గముల ప్రజలకు ఆహార ధాన్యములు అందగలఅవకాశములున్నిటినిరదుపరచి ప్రభుత్వము ప్రజల కవసరమగు ఆహార పదార్థములు మొత్తములను సరళరాచేయు బాధ్యతైనవేసుకొనుటకు ముందు ఎక్కడెక్కడ నిలవ ధాన్యములు ప్రజలకు కనపరచి వారి విశ్వాసమును పొందవలసి యున్నది ఆహార ధాన్యములమీద తంబోలీచేయు నిబ్బందిలో ఋజువర్తనము పాటుకొల్పవలెను ఇట్టి సుదిర భాగ్యతిలను పైపెట్టుటకంటె, ఇది వరకు అమలులోనున్న విధముగనే వేలూచీ రేషనింగు విధానము అమలు జరిపిన అది ప్రజలకు, ప్రభుత్వమునకు మేలుగా వుండగలదు

గుంటూరుజిల్లా వ్యాయామ శోధకుల ప్రథమ సమావేశము మార్చి 4 వ చినగంజాము బోర్డు హైస్కూలులో వట్టూరు సుబ్బారావు గారి అధ్యక్షతను జరుగును

### విజయవాడలో రేషనింగ్

## పట్టణ కాంగ్రెసు ప్రాతికూల్యం

విజయవాడ, ఫిబ్రవరి 26 నిన్న విజయవాడ పట్టణ కాంగ్రెసు కార్యవర్గం శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు అధ్యక్షతక్రింద సమావేశమై మిగులంజిల్లాలో ఉన్న విజయవాడలో ఎట్టి రేషనింగ్‌ను పెట్టవదని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు

కేవలం వార్డు పురపాలక పభ్యత్వం [ముప్పిరిజర్యుడు] ఖాళీఅవటంవల్ల దానికి కాంగ్రెసు అభ్యర్థిని నిలబెట్టాలని తీర్మానిస్తూ, అభ్యర్థులుగా నుండ గోరువారు మార్చి 8 లోగా రూ 10 రుసుముతో దరఖాస్తు పెట్టుకోవాలని కూడా ప్రకటించారు

### కాకినాడలో రేషనింగ్‌కు పురపాలక సభ్యుల ప్రాతికూల్యం

కాకినాడ, ఫిబ్రవరి 19 ఈ పురపాలక సభ్యులు ఇటీవల సమావేశమై, ఇచ్చట త్వరలో అమలు కానున్న అధికారిక రేషనింగుకు తమ అసమ్మతిని ప్రకటించిరి

# 'నేడు ప్రజలు, పోలీసులు పరస్పరాభిమానులు'

## నెల్లూరులో గోపాలరెడ్డిగారి అభిభాషణ

నెల్లూరు, ఫిబ్రవరి 26 నిన్న సాయంత్రం టౌనాంట్ట పైదానములో పోలీసుల క్రీడోత్సవములు జరిగినవి ఆ సందర్భమున జిల్లా కలెక్టరు బి జోగప్పగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో ఆర్థికమంత్రి రెజా జాన్ గోపాల రెడ్డి గారు ప్రసంగించుచూ పోలీసు శాఖ క్రిందటి సంవత్సరపు వ్యయము 1942 45 లలో 1 కోటి 20 లక్షలు యుండుగా ఇప్పుడు 6½ కోట్లకు పెరిగినట్లు తెలిపిరి ఒకనాడు పోలీసువారిపట్ల అనుమానముతో సంచరించిన ప్రజలు నేడు మారుమూలగ్రామములలో సైతము పోలీసు సిబ్బంది ఏర్పాటును కోరుచున్నారనిరి ఈ రెండు కారణములచేత నేడు పోలీసులు ప్రజలకు సన్నిహితులైనట్లు విశదమగుచున్నదని పలికిరి నేటి పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వము నభర్పడిన ఆర్థిక క్లిష్టత మూలముగా పోలీసు శాఖవారి కనువుబత్తెములు పెంచుటకు వీలుపడుక యుండుటనుగూర్చి విచారించిరి

పోలీసుల క్రీడోత్సవములు డి ఎస్ పి ఎస్ విజయరంగం, డిస్ట్రి ఎస్ పి కొలందవేలుగార్ల నాయకత్వమున జరిగినవి జోగప్పగారు బహుమానములుపంచిపెట్టిరి (స్వ వి)

### కావూరులో అగ్నిప్రమాదము

పేటపాలెం, ఫిబ్రవరి 5 నిన్న కావూరు గ్రామములో అగ్నిప్రమాదము సంభవించి ఒక పూరిల్లు, 4 పెంకుటిల్లు కాలిపోయినవి బాదాపు రు 20 వేల ఆస్తి నష్టమైనట్లు తెలియుచున్నది

### కృష్ణానది నీటిమట్టము

ఈ 24 న విజయవాడ ఆనకట్టపై కృష్ణానది నీటిమట్టము 0 30 అడుగులున్నట్లు స్థానిక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకార్యాలయ ప్రకటనవల్ల తెలియుచున్నది

### రాష్ట్ర క్షేమనిధికి రేసుక్లబ్ విరాళము

మదరాసు, ఫిబ్రవరి 27 రాష్ట్ర క్షేమ నిధికి మదరాసు రేసు క్లబు వారు 38,249/ విరాళమిచ్చినట్లు క్లబ్ కార్యదర్శి ప్రకటించెను ఈ 4 వ జరిగిన గుఱ్ఱపు పందెములలో వచ్చిన ఆదాయమువంతటిని ప్రజోపయోగకర సంస్థలకు విరాళములుగా నిచ్చియుండిరి

### ఉద్యోగ వార్తలు

నెల్లపట్నం ఫిబ్రవరి 26 శ్రీ డి వి యస్ యస్ గజపతిరావుగారు పోలీసు ఇన్‌స్పెక్టరు కావలిలో శాంతిభద్రతల పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటుగా శ్రీయం శామ్ కాన్ స్టాబిల్ నియమింపబడిరి

# తమిళ కాంగ్రెసులో సంఘ వ్యవహారాలు

## న్యాయం జరిగే వరకు నిరశన వ్రతం

మదరాసు ఫిబ్రవరి 27 బి ఎస్ రాధాకృష్ణన్‌గారు, 30 సంవత్సరాలు నుండి కాంగ్రెసు సేవ చేయన్న పైదాసేట టవును కాంగ్రెసు సంఘ కార్యదర్శి, తమిళవాడు కాంగ్రెసు పెదలు చేయుచున్న మోసము అక్రమ చర్యలు 60 పేర్కొని, వాటిని గూర్చి కాంగ్రెసు అధ్యక్షుడు విచారణ చేయు చు వరకు నిరాహారవ్రతము బూనెదనని, కార్యయత్నం సాధించుట కొరకు తాను ప్రాణం త్యజింపనున్నానని యు తెల్పుచు, కాంగ్రెసు అధ్యక్షునికి లేఖ వ్రాసిరి మార్చి 2వ తేదీన ఉపవాసం ప్రారంభిస్తానని అందు తెలిపెను.

తమిళవాడు కాంగ్రెసు కొద్దిమంది కూటమిచేతిలో బడినదనియు, వారు తమ అధికారము నిలపెట్టుకొనుటకు ఎన్ని అక్రమాలు అన్యాయాలయిన చేయుచున్నారనియు, అందుకే మాజీ ప్రధాని రామస్వామి రెడ్డిగారు తమిళనాడు కాంగ్రెసు సంఘ కార్యదర్శులుండి రాజీనామా నిచ్చెదనియు ఆ లేఖలో తెలిపెను. తదుపరి అట్టి అక్రమాలు 60 కాంగ్రెసు అధ్యక్షునకు తెలిపి విచారింపకోరుబడెను మదరాసులో కాంగ్రెసు సంఘాయతీ ఎన్నికలు జరుపలేదు ఈ విషయాలన్నింటి గూర్చి కార్యదర్శి శ్రీ కళా వెంకటరావుగారికి మదరాసులో కాంగ్రెసువారు కొందరు విన్నవించుకొనగా ఫిబ్రవరి 22వ తేదీన టాండమగారితో చర్చించి ఎన్నికలు జరిపించెదమనిరి. కాని వారును మాట తప్పిరి కనుక అన్యాయం సహించలేక, వ్యాజ్యమగు విచారణ జరిపించకపోయినచో ఆ మరణాంతం ఉపవాసం చేయుదునని అతడు తెలిపెను

# కీ. శే. భాగీరథి ప్రకృతి చిత్రముల ప్రదర్శనం

చెన్నపురి, ఫిబ్రవరి 26 నిన్న సాయంకాలము ప్రభుత్వ మ్యూజియంలో దక్షిణ భారత చిత్రకార సంఘమువారి అధ్వర్యమున ఏర్పాటైన కీ శే భాగీరథిగారి ప్రకృతి చిత్రముల ప్రదర్శనమును మంత్రి భక్తవత్సలంగారు ప్రారంభించిరి సభకు ప్రధాన న్యాయమూర్తి పి బి రాజమన్నారుగారు అధ్యక్షతవహించిరి మంత్రులు బెజవాడ గోపాలరెడ్డి, హెచ్ సీతారామరెడ్డిగార్లు తదితర ప్రముఖులు హాజరైరి

సంఘ కార్యదర్శి ఎస్ ఎన్ రామమూర్తిగారు ప్రసంగించుచూ భాగీరథిగారు, తమ జీవితకాలములో దారిద్ర్యములను పడిన యిడుములను, చిత్రకళలో కొనసాగించిన అవిరామ కృషిని సాకల్యముగా వివరించి తలితండ్రులను కోల్పోయిన భాగీరథిగారి ఎల్లల పోషణకు, ఉదారులు విరాళము లీయవలెనని అరించిరి రాజమన్నారుగారునుఇట్టి అభిప్రాయముతో నే వెల్లడించుచూ, మంచి తెరలను చిత్రములలో ప్రవేశపెట్టుటయందు ప్రపంచ చిత్రకారులలో భాగీరథిగారికి ప్రత్యేకస్థానమున్నదనిరి

మంత్రి భక్తవత్సలంగారు కళాప్రదర్శనమును ప్రారంభించిరి ప్రదర్శన విజయమును ఆకాంక్షించుచూ, మొపలికంటి తిరుమలరావు, కళా వెంకట్రావు, ఎం వి శ్రీనివాసయ్యంగారు ప్రభృతులు సందేశములు పంపియుండిరి 50 ప్రకృతి చిత్రములతోనున్న ఈ ప్రదర్శనము పైనెల 6 వరకు జరుగగలదు

# ఎద్దుబండి లారీ ఢీకొనుట

## డ్రైవరు అరెస్టు

మదురాసు, ఫిబ్రవరి 27 కడపమంచి తమలపాకులను తెచ్చుచున్న లారీ ఈ ఉదయం కంటేవరకుబద్ద రెండెద్దుల బండితో ఢీకొనుటచే, బండివిమిక్కి ఎద్దులు తీవ్రముగా గాయపడుటయైనవి ఈ సంఘటన జరిగిన తరువాత లారీని అపకుండా డ్రైవరు పరారై మద్రాసు వైపు తోలుకొనివచ్చెను కాని లా కాలేజి పోలీసువాళ్ళు, డ్రైవరు అతూకి కనుగొని అరెస్టుచేసిరి.

### మేయర్ ఢిల్లీ ప్రయాణం

మద్రాసు, ఫిబ్రవరి 27 మద్రాసు మేయర్, గతరాత్రి విమానములో ఢిల్లీ వెళ్లెను

ఇన్‌స్పెక్టర్ జనరల్ టి వ ఉదయిపిళ్లై యీ మధ్యాహ్నం నెల్లూరికి వెళ్లెను

### ఆంధ్రలో మూడు కొత్త కోర్టులు

మదరాసు, ఫిబ్రవరి 27 కోర్టులలో పని బకాయిలను ఎత్తివేయుటకుగాను అదనముగ మరికొన్ని ముసిఫు కోర్టులు సబ్ కోర్టులను ప్రభుత్వమువారు మంజూరు చేసిరి.

నడివాడలో అడిషనల్ అల్లా ముసిఫులు కోరు బాపట్ల నరసపూర్ లో అడిషనల్ సబ్ కోర్టులను కొత్తగ ఏర్పరచెదరు

### ఎన్నికలకు వ్యయం

మదరాసు, ఫిబ్రవరి 27 మదరాసు రాష్ట్రములో పార్లమెంటు, శాసనసభల ఎన్నికలకు 22 17 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా వేసిరి ఈ మొత్తములో 1951 52 బడ్జెటులో కేటాయించిరి ఈ మొత్తములో కొంతలు పైనెల ఖరీదుకూడా చేరియున్నది

### సివిల్ సప్లయిస్ ట్రాన్సుపోర్టు ఉద్యోగులు

చెన్నపట్నం ఫిబ్రవరి 26 సివిల్ సప్లయిస్ ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటులో పని చేయు అన్ని ఉద్యోగులకు మూడేండ్ల పర్యంతము కనీవినీయనిరీతి, కేంద్రపట్టం మరతులు వర్తింపనట్లు మదరాసు గవర్నరు గారు ఉత్తరవులు చేసి యున్నారు

మద్రాసు, ఫిబ్రవరి 27 నగర సేమనింగు ఆఫీసర్ గారు, గత రాత్రి, వ్యాసరపాడులో ఆకస్మికంగా కొన్ని యిండ్లను సోదాచేసి 9158 పళ్ల వన్నెను, 500 పళ్ళ బియ్యమును స్వాధీనపరచుకొనిరి మామూలుగా ఆయా యిండ్లవారుఉంచుకోగదగినపరిమాణముకంటె అదనముగా ఉండుటచేత, యీ ధాన్యమును, ఆఫీసరుగారు వశపరచుకొనిరి పోదశాత్రికి 8 గంటలకు ప్రారంభమై తెల్లవారుఝాము 4 గంటల వరకు జరిగినది.

# మిడుతల దండువల్ల 15 వేల టన్నుల ధాన్య నష్టం

## పంజాబు అసెంబ్లీలో గవర్నర్ త్రివేదీ ప్రసంగం

సిమ్లా, ఫిబ్రవరి 28 పంజాబు గవర్నరైన సర్ చందూలాలు త్రివేదీగారు నేడు పంజాబు అసెంబ్లీల

## ఉచితంగా బంగారం

మా అమెరికన్ న్యూ గోల్డును ప్రచారము కోసం తెచ్చుటకై మేము వజ్రముల మాదిరి మంచబడిన నాలుగు గాజులు పరికొత్త నమూనా మెడ గొలుసు ఒకటి ఒక జత రోలుకుల బొంబాయి పానసుకోవున్న రెండు వు గరములు నాలుగు తులముల న్యూ గోల్డు వున్నటువంటి ఒక పెట్టెను ఉచితముగా యిస్తున్నాము ఈ వస్తువులు కేవలము ఉచితముగా యివ్వబడును ఉచితముగా యిచ్చు పై తెల్పిన కాంబినేషన్ పెట్టెకొరకు నేడే వ్రాయండి త్వరపడండి తెచిలో మంచి అవకాశము చేయిజారి పోవును

**Imperial Corporation (A P M)**
Halka No 22 Amritsar

## సెంచరీ క్యాలెండర్ ఉచితము

**మీ అడ్రెసు స్పష్టంగా వ్రాయండి**
ఒక మనిషికి ఒక క్యాలెండరు ఉచితము
**FREE INDIA WATCH CO**
Post Bag No 6724 Calcutta 7


## అమ్మకము

**బ్రోకథరలలో బి ఇ డబ్ల్యు**
"ఖాళారక్" "రంజక్" సీలింగ్ వంకాలు, "కాకా" టేబిల్ వంకాలకు యితర ఎలక్ట్రికల్ సామానులకు మాకు వ్రాయండి
ఇ పి సుబ్రహ్మణ్యం 49, అయ్యా మొదలి వీధి, చింతాద్రిపేట, మద్రాసు (2)

## వేలం ప్రకటన

పోలీస్ డిపార్టుమెంటు
(ఫైర్ సర్వీసెస్ బ్రాంచి)

**పనికిరాని అంబ్యులెన్సు MSC 781**
షెవ్రలెట్ 1935 & MSC2567 ఫోర్డు1938 బహిరంగవేలములో కాకినాడ జగన్నాయక పూర్ ఫైర్ స్టేషన్ వద్ద 15—8—51 తేది ఉదయము 10 గంటలకు అమ్మబడును అమ్మకపు షరతులు కాకినాడ ఫైర్ ఆఫీసరు నుండి తెలిసికొనవచ్చును

డిస్ట్రిక్టు ఫైర్ ఆఫీసరు,
విశాఖపట్టణము

## ప్రకటన

**ముడి సరుకుల ధరలున్న యితర** ఖర్చులున్న పెరిగినందువల్ల 1-8-1951 తేదినుండి ప్రెసిడెంటు వెజిటబుల్ హైయిర్ ఆయిల్ డజన్ 1-8 రు 18-8 ఓలు నుండి రు 15 0-0 లకు, మాకు సమ్మతము లేకపోయినను, హెచ్చింపవలసి వచ్చిన దని ప్రజలకు మా కాకాదారులకు యిందుమూల మున తెలియపరచుచున్నాము

**రతోడ్ ట్రేడింగ్ కంపెనీ**
31, లోలసింగం వీధి మద్రాసు 1

ప్రైమస్ ఫ్లైమస్ లేడియస్ కిర్నినాల్ పోలెక్సు ఎఫార్ వైటెక్సు లాంపులు లాంతర్లు స్టవులు బ్లోలాంపులు విడి భాగములు అమ్మబోటు
పి అలిమహమ్మద్ జిన్నా అండ్ కో, 67 68 కత్తబజార్ పి టి మద్రాసు 3

**డయాబెటిస్**
ఇంజక్షనల్ అక్కరలేదు!
ప్రపంచములోనె ప్రసిద్ధమయిన మా మందు
**కోపల్‌త్ర**
(పవ్‌డర్) ని
డయాబెటిస్ వ్యాధికి ఉపయోగించండి
మూత్రతోపాటు సక్కరని ఒక వేలలో నిలువునుమరి రోగిని ప్రాణము బలపరుచును
ఒక నెలమందు వెల రూ 15/ పోస్టు మొదలగు
కోపల్‌త్ర అండ్ కంపెనీ
న్యూ భవాని, బొంబాయి. 4

**ఘనసారచందిని**
ఎరుపు తెలుపు పసిమి తురుకుగల తీరు మనుష్యులను బందించును సీసా రు 2 4/ అనుపానమునకు చందిని అత్తరు సీసా రు 1/ పోస్టేజి ప్రత్యేకం పి ఇ పి అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం పెరిదేపి నెల్లూరుజిల్లా


## రేడియో

### మార్చి 2 శుక్రవారం

**విజయవాడ**

ఉ 7 తెలుగున వా॥ 7 15 వ గీతకము 7 30 అనిలేని పెళ్ళయ్య వాదస్వరం 8 అంగమున వా 8 15 గీతాలు భావగీతాలు ఎ పి సుబ్రహ్మణ్య మ 12 30 మధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 చిత్రవాణి (రి) అప్పారావు రేవతి గుణము దరిద్రపు పావురాలు దర్శకుడు పి గీ దహేజ్ 1 30 ఆంగ్లమున వా॥ 1 40 గానమధుర (రి) లక్ష్మీలోక సుబ్రహ్మణ్య లలితా పెళ్ళగ్రహణం 1 50 తెలుగున వా 2 పాట గి విలయ విద్యా సుధ 2 15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు సా 5 30 అనిలేని పెళ్ళయ్య వాదస్వర 6 ఆంగ్లములు వా 6 10 హిందీలో వా 6 20 సాంఘిక ప్రకటనలు వాతావరణము 6 30 గ్రామము కార్యక్రమం రామాయణము రాజకీయ ప్రసంగ సుబ్బరి సోమశేఖర శర్మ సమస్యాయణ అధ్యక్ష కీర్తన విశేషాలు ప్రకటనలు వరణ వాతావరణము 7 తెలుగున వా॥ 7 15 గ్రామము కార్యక్రమ 7 30 భావగీతాలు ఎం పి సుబ్రహ్మణ్యం 7-45 కాంతక్రమ అంతరాత్మ వార్తా సమీక్ష ఎన్ పి భూషణరావు 8 కళ్ళకుదాసు హరికథ కాశీ భక్తరోజు భావకృతమూర్తి 9 ఆంగ్లమున వా 9 15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 9 30 ఉస్తాద్ దిల్సార్ హుస్సేన్ కాలా గాత్రము 10 30 ముగింపు

**మద్రాసు (ఎ)**

ఉ॥ 7 స్వాగతము 7 30 మైరీ శ్రీనివాసన్ 8 ఆంగమున వా

మ 12 30 మధ్యమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 1 మహిళకు దరి 1 30 ఆంగ్లమున వా 1 40 హిందీలో వా॥ 1 50 విలిం వ గీత (రి) 2 10 (ఎ) వరి 2 15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు తమిళమున 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 4 30 పాశ్చాత్య వ గీత (రి)

సా 5 30 పి ఎస్ కాశీశ్వరి 6 ఆంగమున వా 6 10 సాంఘిక ప్రకటనలు వాతావరణము 6 20 కాశీ శేరి ఆర్ ఆర్ మూర్తి 7 గీతము జరి (రి) 7 30 (ఎ) వరి 7 45 ఆ క్రమమేళనము వేదనాయక పిళ్లై కృతులు 8 వైశాఖ సరస్వతి మన్నార్‌గుడి ఎన్ నాగ నాదయ్యర్ 9 ఆంగమున వా 9 15 ఆంగ్లమున ప్రవ గ 9 30 (ఎ) వరి 10 30 ముగింపు

**మద్రాసు (బి)**

ఉ 7 తెలుగున వా॥ 7 15 చిత్తూరు సుబ్రహ్మణ్యపిళ్లై (రి) 7 30 (ఎ) వరి

మ॥ 12 కార్మికుల కార్యక్రమ 12 30 మధ్యమిక పాఠశాలా విద్యార్థులకు మన దేశ పరిశ్రమలు ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు మన దేశ పరిశ్రమలు ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు మన దేశ పరిశ్రమలు 1 గీతమాలిక (రి) 1 30 (ఎ) వరి 1 40 పరి వ గీతం (రి) 1 50 తెలుగున వా 2 వ మురళి ని యవిద్యా సుధ 2 15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కు మహావీర కోయిలకుంట ప్రసంగం హిందీ పాఠము 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కు దినచర్య పిడుగుకు భువరంగే మునిక ప్రవ గ కె శ్రీరామమూర్తి పాటకచ మా డు చేతకా చిన్న నుస్తీలు వదిలెయ్యి వైద్యుని ప్రవ గం॥

సా॥ 5 30 (ఎ) వరి 6 20 సాయం వ గీతం (రి) 6 30 గ్రామము కార్యక్రమ రామాయణము రాజకీయ ప్రవ గ మ వరి పోమశేఖరశర్మ సమస్యాయణ అధ్యక్ష కీర్తన విశేషాలు ప్రకటనలు వరణ వాతావరణము 7 తెలుగున వా 7 15 గ్రామము కార్యక్రమ 7 30 గీతమ జరి (రి) 7 45 గీర్వాణ సాహిత్య వ పత్తి కన్నడ ప్రవ గ 8 తమిళమున నాటక 8 30 (ఎ) వరి 9 30 శ్రీరామ కారిక పాటలు (రి) 10 తిరువ్వగర్ 10 30 ముగింపు

**హైద్రాబాద్**

ఉ॥ 7 తెలుగున వా 7 15 హిందీలో నేటి కార్యక్రమ సమీక్ష 7 20 వ గీతమధర (రి) 7 30 ఎన్ వా సుబ్రహ్మణ్యం (రి) 7 45 తమిళ కరకాష్ట వీణ (రి) 8 ఆంగమున వా॥ 8-15 ఖయాల్ తజన్ షిలాదాయ్ పోర్దార్ 8 35 తల్లా మజాన్ ఖాన్ 5 8 45 ఖయాల్ షిలాదాయ్ పోర్దార్

మ 12 30 ఫిల్మీసంగీతం (రి) 1 దాదా (రి) 1 10 కావాలే (రి) 1 30 ఆంగమున వా 1 40 యంగళగి కావాలే (రి) 1 50 తెలుగున వా

సా 5 30 మహారాష్ట్రమున కార్యక్రమ 6 ఆంగమున వా 6 10 సాంఘిక ప్రకటనలు 6 20 వివోద తర గిత 6 45 గ్రామము గీతము ఎ పె కార్యాజ విశేషాలు ధరలు వాతావరణము 7 తెలుగున వా గ్రామ సీమ ప్రేమ కార్యక్రమ శ్రమదాన ప్రవ గం సాంధ్య శ్రీ (రి) శాలిచూలిధర స్కెచ్ ఎ కిపాటలు ఎల్ నుహా సిపిదేవ 8 15 నేటి విద్యా సమస్యలు విద్యేతర కార్యకలాపములు క్రమశిక్షణ ప్రవ గ కె వేదా కాదారి 8 30 భారతదేశ వ గీతము ధిలీప్ డి రిలే 9 ఆంగమున వా 9 15 హిందీలో వా॥ 9 30 శాస్త్రీయ వ గీతం (రి) 10 15 ముగింపు

### ఇండియా ఫ్రాన్సుల వ్యాపార ఒప్పందం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27 ఇండియా ఫ్రాన్సుల్లో 1951 సం॥ నికి ఒక వాణిజ్య ఒప్పందాన్ని చేసుకున్నదనీ, వాణిజ్యాన్ని పెంపొందించే విషయం మినహా, ఇతర నిర్దుష్టాంశాలు ఇందులో ఉదహరించ బడలేదనీ భారత పరిశ్రమలమంత్రి మహావీర్ నేడు పార్లమెంటులో వెల్లడించారు


## నోటీసు

మద్రాసు స్మాల్ కాజెస్ కోర్టులో
కర్ మోహన్ సింగ్ (ప్రొప్రయిటరు జ్వాలా సింగ్ అండ్ సన్సు)
vs
పి సి కె గుప్త (ప్రొప్రయిటరు గాంధి కస్తూర్ బాయ్ టాకీస్) చెరువూకపల్లి, గుంటూరు జిల్లా

ఇందుమూలమున ప్రతివాదికి తెలియ చేయునదేమనగా, రు 465-15-0 లు ఖర్చులతో కాబట్టుకొనుటకు తేబడ పై దావా 7—8—51 తేదిన 2 వ జడ్జీగారి యెదుట పరిష్కారమునకు వాయిదా వేయ బడినది ఆ రోజు ఉదయము 10 45 గంటలకు నీవు హాజరు కానిచో సదర దావా నీ పరోక్షమున తీర్మానింపబడును

కే బలరాం నాయుడు
పిటిషనర్ తరపు కౌన్సెల్


## ప్రాగ్‌లో మాజీ విదేశాంగ మంత్రి క్లెమెంటిస్ అరెస్టు

### గూఢచారిగా పనిచేసిన నేరాల ఆరోపణ

ప్రాగ్, ఫిబ్రవరి 27 చెకోస్లోవాకియా మాజీ విదేశాంగమంత్రి డాక్టర్ వ్లాడిమర్ క్లెమెంటిస్‌ను ప్రాగ్‌లో అరెస్టుచేసి కమ్యూనిస్టు పార్టీనుండి తొలగించినట్లు అధికారిక రేడియో ప్రకటన జరిగింది

డాక్టర్ క్లెమెంటిస్ గ్రేందటికాల అదృశ్యమైనట్లు, యుగోస్లావియాకు పారిపోయినట్లు వార్తలు వచ్చినవి ఆయన ఉనికి గురించి వెలువడిన మొదటి అధికారప్రకటన ఇదే

గ్రేందటి బుధవారం ప్రాగ్ కోటలో సమావేశమైన కమ్యూనిస్టు పార్టీ కేంద్రసంఘం చేసిన ప్రకటనలో ఆయనను అరెస్టుచేసినట్లు ఉన్నది

డాక్టర్ క్లెమెంటిస్‌తోపాటు మరికొందరు ఉన్నత కమ్యూనిస్టుపార్టీ సభ్యులను కూడా అరెస్టుచేశారు

గూఢచారులుగా వ్యవహరించిన నేరము, దేశద్రోహము, స్లో వాకియా లో ప్రత్యేక ప్రభుత్వం స్థాపించడానికి ప్రయత్నించిన నేరాలను వారిపై ఆరోపించారు

గత ఆరునెలలలో మొత్తం 1,69 544 మందిని కమ్యూనిస్టు పార్టీనుండి బహిష్కరించినట్లు కూడా ఆ ప్రకటనలో ఉన్నది

మరొక ఉన్నత కమ్యూనిస్టుపార్టీ అధికారి డిట్మార్ స్లింగును బ్రిటిష్, గూఢచారిగా వ్యవహరించిన నేరంపై అరెస్టుచేశారు

స్లింగుతోకలసి గూఢచారిణి పనిచేసిన స్వెత్లానా వాపై "ప్రభుత్వాన్ని కమ్యూనిస్టు పార్టీని కూలద్రోయడానికి ప్రయత్నించిన నేరం ఆరోపించినన్నట్లు ప్రచారశాఖా మంత్రి వాక్లావ్ కోపెక్కీ కేంద్రసంఘానికి తెలియపరిచారు స్వెత్లానా మరికొందరిని గత సంవత్సరం సహకరులుగా నే అరెస్టు చేయడమైనది

డాక్టర్ క్లెమెంటిస్ పైన పేదికను స్లావాక్ కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు ఎ టె ఫాక్ బాస్తాకాస్కీ తయారుచేశాడు డాక్టర్ క్లెమెంటిస్ విదేశాల గూఢచారులతో కలసి పనిచేశాడనీ, 1939లో ఫ్రెంచి గూఢచారి శాఖతో కలసి పనిచేయడానికి అంగీకరించాడనీ ఆ నివేదికలో ఆరోపణ చేశారు

ప్రభుత్వము, కమ్యూనిస్టుపార్టీ తీసుకునే ప్రధాన నిర్ణయాలను డాక్టర్ క్లెమెంటిస్ ఎప్పటికప్పుడు సామ్రాజ్యవాద దేశాలకు, అందచేసినట్లు పరిశోధన ఫలితంగా బుజువు అయినదట

1939 లో బ్రిటన్‌లో ఉన్న సమయంలో, శాశ్వతంగా బ్రిటిష్ గూఢచారిశాఖలో పని చేయడానికి అంగీకరిస్తూ స్లింగు సంతకం చేశాడని ప్రచారశాఖామంత్రి క్లోపెక్కీ చెప్పాడు

ఆయన 1945 లో చెకోస్లావాకియాకు తిరిగి వచ్చాడు అప్పటినుండి వియన్నాలోని బ్రిటిష్ గూఢచారి శాఖాధికారి తరచు స్లింగును కలుసుకుంటూ ఉండేవాడట స్లింగు చాల సత్సంబంధాలపాటు బ్రిటిష్ వారికి ఇక్కడి సమాచారాలు తెలియపరచారని కోపెక్కీ ప్రకటించారు

## మొరాకో సుల్తానుకు ఫ్రాన్సు అధ్యక్షుని హామీ

పారిస్, ఫిబ్రవరి 26 ఫ్రెంచిఅధ్యక్షుడు విన్‌సెంట్ ఆరియోల్ రిసిడెంట్ జనరల్ జాక్ డిగ్లస్ ద్వారా మొరాకోసుల్తానుకు ఒక సందేశాన్ని పంపుతూ రక్షిత రాజ్య సమాధానాలకి బహిరంగంగా అవినయాన్ని ప్రకటించడం ఫ్రాన్సు సహించబోవడం లేదని స్పష్టంచేసినట్లు తెలుస్తున్నది

మొరాకోలో ఫ్రాన్సు కొంత ఉదారమైన ప్రగతిశీలమైన విధానాన్ని అనుసరించ గలదని, ఫ్రెంచి అధ్యక్షుడు ఈ సందేశంలో మొరాకోసుల్తానుకు హామీ ఇచ్చారు

ఈ సందేశాన్ని పుచ్చుకొని మొరాకోలో ఫ్రాన్సు తరపున రెసిడెంటు జనరల్‌గా పని చేస్తున్న క్లైన్ నిన్నటి రాచియత్ వచ్చారు రాచియత్ మొరాకో రాజధాని

ఈ సందేశం తనకు అందిన వెంటనే మొరాకోసుల్తాను తన సలహాదార్లను పిలిచి సంప్రదించి ఒక ప్రత్యుత్తరాన్ని రెసిడెంట్ జనరల్‌కు పంపినట్లున్నూ, ఫ్రెంచి-మొరాకో సంబంధాలను గూర్చి సమాలోచనలు జరపడానికి తాను సిద్ధంగా వున్నట్లు అందులో వ్యక్తంచేసినట్లున్నూ నిన్నటి వార్తలు వచ్చాయి

గతరాత్రి రెసిడెంటు జనరల్‌కు, మొరాకోసుల్తానుకు మధ్య సంభాషణలు ప్రారంభమైనాయి ఈ సందర్భంలో సుల్తాను కొంత క్రిందకు దిగినట్లు వర్తమానాలు వస్తున్నాయి

## అమెరికాలో రాకెట్ ఆయుధాలపరిశోధన

వాషింగ్టన్ ఫిబ్రవరి 26 రాకెట్లు ఎంత ఎత్తుకుపోగలవో పరీక్షలు ముగిశాయి అమెరికా ఇప్పుడు రాకెట్‌ను ఒక ఆయుధంగా రూపొందించడానికి ప్రయత్నాలు చేస్తున్నది అని సైనికవర్గాలవారు వెల్లడిచేస్తున్నారు

గురువారంనాడు ఒక రాకెట్లపరీక్ష జరుగుతుంది ఈ విధంగా నేటి పరీక్ష జరగడం ఇది 57 వ సారి

ఒక రాకెట్లను కొత్తమాదిరిగానూ అమెరికా పంపిస్తుంది చిన్నవి పెద్దవి కలిసి పోతగా ఒక రాకెట్‌ను సృష్టించింది ఇది 250 మైళ్ల ఎత్తుదాకా పోయింది

### ఆగ్నేయాసియాలో ఆరోగ్యాభివృద్ధి

వాషింగ్టన్, ఫిబ్రవరి 26 "ఆగ్నేయాసియాలో ఆరోగ్య రక్షణ, వైద్య సౌకర్యాల అభివృద్ధుల నిమిత్తం అమెరికా యిప్పటికి 405 వేల డాలర్ల మందులను సహాయంచేసింది ఆరోగ్య కార్యక్రమాలకోసం 125 మోటార్ వ్యాన్‌లనూ, 100 జీప్ కార్లనూ సప్లయి చేయాలని ఆలోచిస్తున్నది" అని మార్టల్ సహాయ సంస్థ తన ప్రత్యేక ప్రచురణలో చెప్పింది.

## కవున్సిల్లో ప్రశ్నోత్తరములు :

## జిల్లా మునసబుల నియామకం

### రాయలసీమకు ప్రాతినిధ్యం

మదరాసు, ఫిబ్రవరి 27 వ్యాయశాఖమంత్రి శ్రీ మాధవమీనన్ నేడు కవున్సిల్లో జనాబ్ ఫరూకీ సాహెబ్ ప్రశ్నకు సమాధానమిచ్చుచు జిల్లా మున బుల నియామకము గురించి రాయలసీమలో కొంత ఆలజడి వున్నట్లు తెలిసిందనీ, భవిష్యత్ గురించి ప్రభుత్వమువారు ఏమిచేయాలో పరిశీలించుచున్నారనీ తెలిపిరి పబ్లిక్ సర్వీసు కమిషన్ వారు ఎంచిన ఒక్క రాయలసీమ అభ్యర్థిని ప్రభుత్వము వారు ఆమోదించిరని కూడా తెలిపిరి

పబ్లిక్ సర్వీసు కమిషన్‌లోని కోటాలో పనిచేయబడిన జడ్జీ సభ్యునికి మిగిలిన సభ్యులకంటె నిర్ణయములో సర్వాధికారములు ఇచ్చియున్నారా యని అడుగగా లేదని మంత్రిగారనుచు కమిషన్ వారి నిర్ణయములను ప్రభుత్వమువారు అంగీకరించిన అంగీకరించవచ్చును లేదా, నిరాకరించ వచ్చునిరి

డా॥ లక్ష్మణస్వామి మొదలియార్ ప్రశ్నకు సమాధానమిచ్చుచూ పబ్లిక్ సర్వీసు కమిషన్ పత్రములు రహస్యమైనవి అవునా కాదా యని నిర్ణయించవలసిందే కోర్టు తీర్పునిరి

జనాబ్ ఫరూకీ ప్రశ్నకు సమాధానమిచ్చుచు నియామకములు భౌగోళికప్రాంతముల వారీగా జరుగుననియు, రాయలసీమ ఆంధ్ర ప్రాంతములో భాగమనియు ఈ సందర్భములో కమిషన్‌కు ప్రత్యేకముగ సూచనలు చేయుట యుక్తము కాదనిరి

### ఆర్టీజియన్ బావులు

పశ్చిమ గోదావరి జిల్లాలో తిక్కుణము 12 ఆర్టీజియన్ బావులను త్రివ్వుటకు నిశ్చయించబడినదని పరిశ్రమల మంత్రి నేడు కవున్సిల్లో శ్రీ మాధవ నారాయణ రావుగారికి తెలిపారు

ఆదేసభ్యుని ప్రశ్నకు సమాధానమిచ్చుచూ రాష్ట్రంలో ప్రభుత్వ ఖర్చుమీద ఆర్కాట్‌లో 14 కడలూరులో 1 బావిని త్రివ్వినయు, ఇంకా 100 నూతులను త్రివ్వించుటకు ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారనియు మంత్రిగారు తెలిపిరి

### నెంబియం ప్రాంత అభివృద్ధి : అసెంబ్లీలో ప్రశ్నలు

మదరాసు, ఫిబ్రవరి 27 నెంబియం ప్రాంతములో డ్రయినేజి స్కీములనుగురించి ప్రభుత్వమువారు పరిశీలన చేయుచున్నారని శ్రీ మాధవమీనన్ నేడు అసెంబ్లీలో తెలిపిరి

శ్రీ పి ఆర్ కె శర్మ ప్రశ్నకు సమాధానమిచ్చుచూ మంత్రిగారు 1946 ఏప్రియల్ లో వరద హద్దులలో చేర్చబడిన నెంబియం ప్రాంతములో చేసిన అభివృద్ధిపనులను గురించిన నివేదికను సభ్యులకు అందజేసిరి

### ఆహార నేరములు

చెన్నరాష్ట్రములో జనవరి ప్రథమపక్షము రోజులలో ఆహార నేరములక్రింద 72 గుర్తి శైలకుపంపుట, 805మందికి జుల్మానాలువిధించుట జరిగెను మొత్తము 416 కేసులు కోర్టులలో దాఖలుకాగా, 87 గురు విడుదల చేయబడిరి 2 కేసులను ఉపసంహరించు కొనిరి 2 వెంకన్న అను ఆయనకు అనుమతిలేకుండా ధాన్యము వుంచుకొని విక్రయించినందుకు 6 మాసములు కఠినశిక్ష విధించిరి

### మేకలపన్ను

స్థానికపాలనమంత్రి శ్రీ చంద్రమౌళి నేడు అసెంబ్లీలో శ్రీ శాస్త్రాచారి ప్రశ్నకు సమాధానమిచ్చుచూ మేకలమీద పన్ను వేయుఅధికారము లేదని చిత్తూరుజిల్లాబోర్డుకు తెలియపర్చుట జరిగిందనిరి

చిత్తూరుజిల్లాబోర్డువారు మేక 1 కి రు 4/- ల పన్నువిధించుచూ తీర్మానించిరని కూడ మంత్రిగారు తెలిపిరి

### కాఫీ పంట

చెన్నరాష్ట్రములో 1948 49 పంట నివేదికల ననుసరించి 61974 యకరములక్రింద కాఫీ పంట యున్నదనియు, కాఫీ అరబికా, కాఫీ రోబస్తా అనురకములు పండుచున్నదని వ్యవసాయమంత్రి శ్రీ ఎ బి షెట్టి నేడు అసెంబ్లీలో శ్రీ బి ఎస్ మూర్తికి తెలిపిరి

### మోటారు రవాణా

మోటారురవాణాను జాతీయ మొనర్చుట ఆర్థికకారణాలవల్ల ఆపుచేసితిమనియు, మోటారు యజమానుల వత్తిడివల్ల గాదనియు ఆర్థిక మంత్రి గోపాలరెడ్డిగారు పెన్నాలకంటి రాఘవయ్యగారిప్రశ్నకు సమాధానముగా చెప్పారి బస్సుల జాతీయంచేసినందువల్ల ప్రభుత్వభాగ్యం పెరుగదని, ఇతరులకువచ్చేడబ్బు ప్రభుత్వ కోశాగారంలోకి మారునని మంత్రిగారు మరో ప్రశ్నకు బదులుచెప్పిరి పబ్లిక్ వరకూ ఈ మాట మళ్లీ మాట్లాడకుంటూరా అనగా భవిష్యత్తును శాశ్వతపెట్టలేమనిరి మద్రాసు స్కీము లాభంచెప్పినగాని జిల్లాలకువిస్తరిస్తే చాలా పెట్టుబడి అవసరమనిరి

రాష్ట్రంలో 95 మున్సిపాలిటీలుఉన్నవనీ మున్సిపాలిటీల గ్రేడులు రెవిన్యూనుబట్టయే గాని ఉద్యోగాలకోసం మార్చలేదని స్థానిక శాఖమంత్రి ఒక ప్రశ్నకు బదులుగా చెప్పిరి

## సంగ్రహ వార్తలు

కాశ్మీర్ సమస్యను పరిష్కరించటానికి యుద్ధం తప్ప వేరే మార్గం లేదు అని అఖిల భారత హిందూ మహాసభాధ్యక్షుడు డా॥ ఎన్ బి ఖరే గారు 24వ తేదీన పాట్నాలో విలేఖరుల గోష్ఠిలో ఉద్ఘాటించారు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 27 రేడియో టెలిగ్రాఫ్, రేడియో టెలిఫోన్ ఆపరేటర్ల పరీక్షలు పరీక్ష బొంబాయిలో ఏప్రిల్ 9వ తేదీన జరుగుతుందని నేడిక్కడ ప్రకటించబడినది

బొంబాయి ఫిబ్రవరి 27 బొంబాయి నగరంలో నేటి ఉదయం పొగమంచు చాల దట్టంగా ఏర్పడ్డందువల్ల కాంటా ఫ్రాజ్, సాంతా క్రూజ్ విమానాశ్రయాల్లో విమానాలు దిగటానికి ఇబ్బంది కలిగినది రైళ్లు చాల క్రమక్రమం తప్పుతున్నాయి

## ఇండ్ల అద్దెల కంట్రోలు చట్ట సవరణ బిల్లు

### కౌన్సిలులో చర్చ

చెన్నపట్నం, ఫిబ్రవరి 27 : మదరాసు కౌన్సిలు శ్రీ ఆర్ వి రామకృష్ణ రాజుగారి అధ్యక్షతను మధ్యాహ్న 2 30 గంటలకు సమావేశమైనపుడు ప్రశ్నోత్తరముల అనంతరం అసెంబ్లీ ఆమోదించిన ఇండ్ల అద్దెల కంట్రోలు చట్ట సవరణ బిల్లుమీద చర్చజరిగెను

మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఇండ్ల అద్దెల కంట్రోలు చట్ట సవరణ బిల్లు కొంత కాలముగా సభవారి ఎదుట ఉంటూ వచ్చిన విషయము తెలిసే యున్నదనియు, చట్టమును అమలు పరచుటలో ఉత్పన్నమై యున్న కొన్ని యిబ్బందులను, కష్టములను తొలగించుటకు యీ సవరణ బిల్లును కావలసిన చేయ ప్రభుత్వము తలపెట్టి యున్నదనియు తెలుపుతూ అసెంబ్లీ ఆమోదించిన సవరణ బిల్లును సభవారు ఆలోచనకు తీసుకొనవలెనని ప్రతిపాదించిరి

అబుల్ లతీఫ్ ఫరూకీ గారు ఇండ్ల అద్దెల కంట్రోలు చట్టము యిండ్ల స్వంతదారుల ప్రాతిపదిక హక్కులకు భంగకరముగా నున్నదనిరి

శ్రీ సూర్యనారాయణ రావుగారు గృహముల నిర్మాణమును ఎక్కువచేసి ఆ విధముగా యిండ్ల కొరతివల్ల వత్తిడి తగ్గించుటకు ప్రభుత్వము ముఖ్యముగా పూనవలె ననిరి ఊరక ప్రభుత్వోద్యోగుల అవసరాలకు కావలసిన యిండ్లను నిర్మించుటకుగాని, కంట్రోలు చట్టము ద్వారా యిండ్లను లభింపచేయుటకు గాని ప్రభుత్వము తలపెట్టి వంత మాత్రమున వత్తిడితగ్గదని, కాబట్టి ప్రజల అవసరాలను తృప్తి పరచుటకు కొత్తగా యిండ్ల నిర్మాణము కావలసినదని పలికిరి ప్రభుత్వము వారు కూడ కావలసినవారి కోరికబట్టి పోలీసులకు భవనమును చిట్టపు పరకులకు మిగిలిన చినపుల తిమ యిస్తానుపారు మినహాయించుటకు తలపెట్టుట ఎబుకాదనిరి

డా॥ లక్ష్మణస్వామి మొదల్యారుగారు ఇండ్లద్దెల కంట్రోలు విషయమునగూర్చియు కౌజమానులు, యజమానులు-కౌపురుదారుల మధ్య సంబంధాలను నిర్వచనము చేస్తూ ఆరోపణలు గల ఒక శాసనము సర్వత్రా యుండుట నుంచిదే అయినప్పటికిని తక్షణపరిస్థితి మారి సమీపదటకూడా ఇండ్లను రిక్విజిషనుచేసే అధికారము ఉంచుకొనుటగాని యజమానులు ఖాళీలను తెలుపవలెనని పరతుసూచించుట స్పష్టముగా శాసనములో నుంచుటగాని న్యాయం కాదనిరి

డా॥ తాజుద్దీనుగారు ఖాళీఅయ్యే ఇండ్లన్నియున ప్రభుత్వోద్యోగుల అవసరాలను తృప్తిపరచినమీదట యితరులకు వదిలేపద్ధతి బాగాలేదనియు, అవధికార ప్రజలకు కొంత దామాషాప్రకారం యిండ్లను ప్రత్యేకించే పద్ధతి అనుసరించుట మంచిదనిరి

### మంత్రి సమాధానము

మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు విమర్శలకు సమాధాన మొసగుచూ యీ విధముగా నుడివిరి -

గృహవసతిసమస్య కొంతవరకు ఆహార సమస్యకు సమానముగా ప్రాముఖ్యత వహించినదే అయియున్నది ప్రభుత్వోద్యోగుల అవసరాలకు కావలసిన సంఖ్యమాత్రము తీసుకొని తతిమ యిండ్లను యితరులకు వదలడం జరుగుచున్నది అందువల్ల శ్రీ సూర్యనారాయణ రావుగారు అభిప్రాయపడుచున్నట్లు సామాన్యజనులకు యిండ్లు దొరక్కపోవుచున్నదనే విషయము సరికాదు వారికికూడా ప్రభుత్వము వద్దనుకొన్న యిండ్లే ఒసగబడుచున్నది యజమానులు కౌపురస్థులు ఉభయులకు కలుగుచున్న కొన్ని కష్టములను తొలగించుటకే బిల్లులో పరతులు ఉన్నవనిరి డా॥ లక్ష్మణస్వామి మొదల్యారుగారు చెప్పినట్లు యీ శాసనము శాశ్వతముగా నుండవలసిన అవసరము యుండబోదని ఆశిస్తున్నాను రాబోవు రెండు మూడేండ్లలో కొత్తగా నిర్మిం పబడే గృహముల సంఖ్య కొంత పెరిగిట్టయితే ఇండ్ల కొరత వల్ల కలిగియున్న వత్తిడి కొంతవరకు తగ్గి ప్రజలకు సులభముగా యిండ్లు దొరికే పరిస్థితి ఏర్పడునని ఆశిస్తున్నానని యీ అట్టి సందర్భములో ఈ శాసనము అపుడు అనవసరమగునని యీ నుడివిరి

ఆపైన సవరణబిల్లుగూర్చి క్లాజువారి చర్చ సాగినది అబుల్ లతీఫ్ ఫరూకీ శ్రీ సూర్యనారాయణరావుగారలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయాయి బిల్లులోని మొదటి నాలుగు క్లాజులను సభవారు ఆమోదించిరి

ఖాళీ అయిన గృహమును ప్రభుత్వోద్యోగులకై ప్రభుత్వము వద్దన్న తరువాత వదిలివేసే ఇల్లులోచేరే కొత్త కౌపురస్థుడు ఆ ఇల్లు ఖాళీయుండిన రోజులకు అద్దె యివ్వాలని విధించడం చాలా అన్యాయమని, అట్టిది యుండరాదని శ్రీ సూర్యనారాయణ రావు గారు ప్రతిపాదించిన సవరణ నిరాకరింపబడెను

సభవారు కౌజులు 12 వరకు ఆమోదించిరి అంతితోటి సభ మరుసటిరోజు మధ్యాహ్నం 12 గంటలవరకు వాయిదా వేయబడెను

## మదరాసు ధరలు

మదరాసు ఫిబ్రవరి 28

బంగారం పెండి నేటి మధ్యాహ్నం 1 గ అను సవరము 1 కి ఎడ్వర్డుమొమ్మ పేల్చుటాక్సులోనూ రు 77 12 0 పెట్టా బంగారు తులం 114 2 0 మూస బంగారు 113 0 0 నీమపెండి తులం 100 కి (రెడి) 192 0 0 పెండి తులం 1 కి 1 15 6

వేరుశనగ (531 పౌ 1 కి ఎక్సుబోస్టా గిడ గుండ పెనీలీ పేల్చుటాక్సులో సహా) కొత్తది కోర మా దళ రు 210 215
వేరుశనగ మూస ఎక్సుపెల్లర్ బిలో 3% యస్ యస్ ఎ రు 435 440
పెద్ద కాయ మూస (37½ పౌనుల గల దళ్ళు) ఒకటికి క్వింటాలు రు 41 4 9

ఆముదం
500 పౌనుల గల కాయక ఒకటికి సరసరాపేపేం సొకలేదు

పంచదార
"పాండ్" (2 ఆ దరు) రు. 89 1 2
"పాండ్" (3 ఆ దరు) రు. 98 13 4

## క్రీడారంగం

### ఆస్ట్రేలియాలో ఆఖరి క్రికెట్ టెస్టు

#### ఇంగ్లండుజట్టు విజయం

మెల్బోర్న్, ఫిబ్రవరి 28 ఇప్పటికి అయిదురోజులుగా మెల్బోర్న్‌లో ఆస్ట్రేలియా, ఇంగ్లండులకు జరుగుచున్న ఆఖరి క్రికెట్ టెస్టులో ఇంగ్లండుజట్టువారుగెలుపొందారు ఆస్ట్రేలియాజట్టు రెండవఇన్నింగ్సులో 197 